www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 178 మంగళవారం, మార్చి 24, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad


రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## 5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నాం

### - ట్రంప్ కీలక ప్రకటన

**వాషింగ్టన్ మార్చి 23 :** మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తీవ్రమవుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, మౌలిక వసతులపై 5 రోజుల పాటు దాడులు నిలిపివేయాలని తాను ఆదేశాలు జారీచేసినట్టు తన ట్రూత్ మిగతా2లో...

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

- మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం
- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు
- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ
- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్
- గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్
- శాసనమండలిలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మార్చి 23 :** ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు మిగతా2లో...



## 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ మార్చి 23** పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితిపై ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దౌత్యం, చర్చల ద్వారానే సమస్యను

మిగతా2లో...

## తమిళనాడు బిజెపి సీట్ల షేరింగ్

### - 27 స్థానాల్లో బీజేపీ పోటీ



2లో

## సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో మోడీ

### అభినందనలు తెలుపుతు ఎక్స్‌లో పవన్ పోస్ట్



2లో

## బియ్యం ఎగుమతలపై అసెంబ్లీలో మాటల యుద్ధం

- అక్రమాలు జరిగాయన్న హరీష్ రావు
- హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్
- హరీష్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,23 :** బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అస త్యాలు చెప్పారని మిగతా2లో...

## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

- పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం
- బిఆర్ఎస్ వదిలిన మూడు డిఎలు కూడా చెల్లిస్తాం
- బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు
- ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2లో

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

- ఆరోగ్యశ్రీని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మార్చి 23 :** విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుం బాలకు అండగా ఉంటామని తెలంగాణ ముఖ్య మంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. సీపెక్ సర్వే ప్రకారం రూ. 5 లక్షల బీమా ఆయా కుటుంబాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దనే భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చామని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు భారీ ఆర్థిక సాయాన్ని తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు. ఉద్యోగుల భద్రతకు, వారి కుటుంబాల భరోసాకు ప్రభుత్వం కట్టుబడి

మిగతా2లో...



## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

### - క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్

**హైదరాబాద్,మార్చి 23 :** క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టాగంట్ అని చెప్పుకొచ్చారు. మిగతా2లో...

## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

- రైతుబంధును 15 వేలు అని,12వేలకు కుదింపు
- బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?
- బడ్జెట్‌పై చర్చలె బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,మార్చి 23 :** గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. ' మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపో వడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు మిగతా2లో...

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు.

ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్వేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి.

సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే ఢిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

## 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది: ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించుకోవాలన్నారు. దౌత్యపరమైన అంశంలో భారత్ స్పష్టంగా ఉందని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్న నేపథ్యంలో పశ్చిమాసియా పరిస్థితులు ఆందోళనకరంగా మారిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో చమురు సమస్యలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తన ప్రసంగంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఈ యుద్ధం నుంచి ఉద్భవించే పరిస్థితులు చాన్నాళ్లు ప్రభావం చూపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ పరిస్థితులను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలని, ఐక్యంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని కొందరు అడ్వాంటేజ్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని, అందుకే శాంతి భద్రతలను సరైన రీతిలో మానిటర్ చేయాలన్నారు.సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని అన్నారు. గత దశాబ్దం కాలం నుంచి ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రియార్టీ ఇచ్చామని, దీనిలో భాగంగా ముడి చమురును స్టోరేజీని పెంచామన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉందని ప్రధాని వెల్లడించారు. దీంట్లో ఎంబీబీఎస్ చదువుతున్న 700 మంది విద్యార్థులు ఉన్నారు. పశ్చిమాసియా ప్రభావాన్ని తగ్గించేందుకు స్వల్ప కాలిక, మధ్యశ్రేణి, దీర్ఘకాలిక వ్యూహాలను అను సరిస్తున్నట్లు చెప్పారు.యుద్ధం జరుగుతున్న పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం పట్ల భారత పార్లమెంట్ ఒకే స్వరాన్ని వినిపించాలన్నారు. ఆ సంక్షోభం మొదలై మూడు వారాలు దాటిందని, ప్రతి ఒక్కరికీ అది ప్రభావం చూపుతోందని, యుద్ధం జరుగుతున్న దేశాలతో భారత్‌కు కీలకమైన వ్యాపార లావాదేవీలు ఉన్నట్లు ఆయన చెప్పారు. భారత్ వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోలియం రిజర్వ్‌లు ఉన్నాయని, ఇథనాల్ బ్లెండింగ్ వల్ల .. గతంతో పోలిస్తే భారత్ సుమారు 4.5 కోట్ల బ్యారళ్ల ఇంధనాన్ని తక్కువ దిగుమతి చేసుకుంటోందని ప్రధాని తెలిపారు.

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గింటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ..

రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బ్జడెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌ల లో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు.జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారని, ఈసారి బ్జడెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాది కల్లా రూ.12 వేల కోట్లు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 34 వేల కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయాన్ని రూ.46 వేల కోట్లకు ఎట్లా పెంచుతారని, ఊరూరుకు బార్లు ఓపెన్ చేస్తారా..? అని నిలదీశారు. దాంతో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కలుగజేసుకుని కాంగ్రెస్ హయాంలో రూ.12 వేల కోట్లుగా ఎక్సైజ్ ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.36 వేల కోట్లు పెంచిందని అన్నారు. జూపల్లి కలుగజేసుకోవడంపై హరీష్‌రావు అసహనం వ్యక్తంచేశారు. తన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కగారు సమాధానం చెప్పాలని అన్నారు. తాను బ్జడెట్‌పై ప్రశ్నలు అడుగుతున్నానని, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన స్జబెక్టుపై కాదని చెప్పారు. తలసాని జోక్యం చేసుకుని ప్రభుత్వ తీరును విమర్శించారు.

## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా÷-గ్గ÷ట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సె÷-లర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రోడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. 'బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా?నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా?ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు చెల్లిస్తున్నారా?లేదా?బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిప్పైన్ తో కు బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఫిలిప్పిన్స్ తో ఒప్పందం కోసం గార్గ్ ను అడ్వైజర్ గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ ,సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం .. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు.

## 5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రెండ్రోజులుగా వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, చర్చలు సజావుగా, నిర్మాణాత్మకంగా ఉన్నాయని చెప్పారు. ఇరాన్ – అమెరికా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారంలోకి చేరుకోగా, తొలిసారి ట్రంప్ ప్రకటనతో ఉద్రిక్తతలు తగ్గేందుకు అవకాశాలున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి.దీనికి ముందు, చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాలని ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చారు. లేదంటే ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఆ గడువు ముగుస్తుండటంతో ట్రంప్ తాజాగా ఐదు రోజుల పాటు దాడులకు బ్రేక్ వేస్తున్నట్టు ప్రకటించారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతాయని, వాటి ఫలితంపై ఆధారపడి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కాగా, ఏవైనా షరతులకు అంగీకరించడం కానీ లాంఛనంగా చర్చలు ప్రారంభం కావడంపై కానీ ఇంకా టెహ్రాన్ స్పందించలేదు.

# సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో మోడీ

**అమరావతి,మార్చి 23 :**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ప్రధాని మోడీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ అధిపతిగా నిరవధికంగా 8,931 రోజుల సేవ పూర్తి చేసిన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన నరేంద్ర మోడీ రాజకీయ ప్రయాణం, భారత ప్రధానిగా కొనసాగుతూ దేశానికి విశేష సేవలు అందించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పదవిలో గడిపిన కాలం మాత్రమే కాకుండా, అచంచల సంకల్పం, అలసటలేని కృషి, దేశ సేవకు అంకితమైన జీవితం మోడీని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని ఆయన అభిప్రాయపడ్డారు పవన్ కల్యాణ్.. 'గ్రాస్ రూట్ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి దేశాన్ని నడిపిస్తూ 'నేషన్ ఫస్ట్' సిద్ధాంతంతో పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చారు' అని పవన్ కల్యాణ్ అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ, త్యాగం, అపార కృషితో కొనసాగుతున్న నాయకత్వం దేశ అభివృద్ధికి దోహదపడిందని తెలిపారు. మౌలిక వసతులు, పేదల సాధికారత, డిజిటల్ మార్పులు వంటి రంగాల్లో ప్రధాని మోడీ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్టను పెంచడంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ పాత్ర కీలకమని పేర్కొన్నారు పవన్ కల్యాణ్? ఈ మైలురాయి నిజమైన నాయకత్వం స్థిరత్వం, నిబద్ధత, స్వార్థరహిత సేవపై ఆధారపడుతుందని గుర్తుచేస్తుందని అన్నారు. ఇక, ప్రధాని మోడీకి మరింత ఆరోగ్యం, శక్తి కలగాలని, దేశసేవలో ఇంకా ఎన్నో సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షిస్తూ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు..

# తమిళనాడు బిజెపి సీట్ల షేరింగ్

**చెన్నై,మార్చి 23 :**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలను నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ సోమవారం పూర్తి చేసింది. ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె పళనిస్వామి, బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో సీట్ల పంపకాలు ఖరారయ్యాయి. చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాల యంలో జరిగిన సమావేశంలో బీజేపీ తమిళనాడు విభాగం చీఫ్ నయనార్ నాగేంద్రన్, పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్, అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకర్ కూడా పాల్గొన్నారు. సీట్ల పంపకాల ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనుంది. 2021లో బీజేపీకి కేటాయించిన సీట్ల కంటే 7 సీట్లు ఎక్కువగా ఈసారి కేటాయించారు. పీఎంకేకు 18, ఏఎంఎంకేకు 11 సీట్లు కేటాయించారు. అన్నాడీఎంకేకు సింహభాగం సీట్లు లభించాయి. 170కి పైగా సీట్లలో అన్నాడీఎంకే పోటీ చేయనుంది.సీట్ల పంపకాలపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, తామంతా ఒక కుటుంబమని, కలిసికట్టుగా విజయం కోసం పోరాతామని చెప్పారు. 27 సీట్లతో తాము సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర సంస్కృతిని స్టాలిన్, ఉదయనిధి అవమానించారని, ప్రజలు కూడా విసుగెత్తిపోయారని, ఈ ఎన్నికలను తాము స్వీప్ చేస్తామని చెప్పారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఉందనే సంకేతాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్, సింగరేణి కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక ప్రమాద బీమా పథకం కింద భారీ మొత్తాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఓర్సు సురేశ్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఉద్యోగి. ముక్తార్ బేగ్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఉద్యోగి. వీరి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున బీమా చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు

## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు



**హైదరాబాద్,మార్చి 23 :** ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు.మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం.

# బాలల స్నేహపూర్వక గ్రామపంచాయతీగా నిర్మిద్దాం

## సర్పంచ్ బానోతు నిర్మల




**గోవిందరావుపేట ములుగు జిల్లా ప్రతినిధి 23 మార్చి (పీపుల్స్ న్యూస్):** జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం గోవిందరావుపేట మండలంలోని గాంధీనగర్, ఈ గ్రామంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ( వి సి పి సి ఏర్పాటు చేయబడినాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు చురుకుగా పాల్గొని బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన పొందారు. ముఖ్యాంశాలు:గ్రామాన్ని బాలల స్నేహపూర్వక గ్రామపంచాయతీగా అభివృద్ధి చేయడానికి క్రింది అంశాలపై కమిటీ సభ్యులు సంకల్పం వ్యక్తం చేశారు:బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాల్య వివాహాల నివారణ పిల్లలపై లైంగిక దాడులను నిరోధించడం బడి బయట ఉన్న పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించడం సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం పొందడం అవగాహన కార్యక్రమాలు:ఈ సందర్భంగా బాల్య వివాహాల నిరోధం, విద్య ప్రాముఖ్యత, బాల కార్మిక నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్లు 1098 112 గురించి కూడా వివరించారు. పాల్గొన్నారు: ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు (కమిటీ చైర్మన్లు), కమిటీ సభ్యులు, గ్రామస్తులు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది బి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# ములుగు కోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్

## డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు





**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 23 (పీపుల్స్ న్యూస్):** జిల్లా కేంద్రంలోని ప్రధాన న్యాయస్థానానికి బాంబు బెదిరింపు మెయిల్ రావడం కలకలం రేపింది. "కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టి పేల్చివేస్తాం" అంటూ గుర్తు తెలియని వ్యక్తులు హెచ్చరిక పంపారు. సోమవారం ఉదయం విధులకు హాజరైన సిబ్బంది మెయిల్‌ను గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ బృందాలతో కోర్టు ప్రాంగణాన్ని పూర్తిగా తనిఖీ చేశారు. కోర్టు గదులు, పరిసర ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ఘటనతో న్యాయవాదులు, కచ్చిదారులు భయాందోళనకు గురయ్యారు. కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది. అయితే తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని పోలీసులు తెలిపారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.

## ఫతేనగర్ అంటేనే నిత్యం ట్రాఫిక్ రద్దీ.... పనివేళలలో నడిరోడ్డు పైన మిషనరీ అన్లోడింగ్ వాహనాదారులకు ఇబ్బంది.





**బాలానగర్ మార్చి 24 ( పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఫతేనగర్ రోడ్డులో ప్రయాణం చేయాలంటే ప్రజలు భయపడుతున్నారు. అందుకు కారణం ఇక్కడ రోజు ట్రాఫిక్ జామ్ కావడం శరమాములే కానీ ఎన్ని రోజులు ఈ ట్రాఫిక్ భరించాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫతేనగర్ లోని మెయిన్ రోడ్ లో ఇరువైపులా స్టీల్ షాపులు హార్డ్వేర్ షాపులు ఆటోమొబైల్స్ మరియు మిషనరీ కి సంబంధించిన అనేకమైన షాపులు రోడ్డు పక్కన ఇరువైపులా ఉన్నాయి. ఇక్కడ పొద్దున నుండి సాయంత్రం వరకు ఒక టైమ్ అని కాదు వర్కింగ్ అవర్స్ లలో కూడా ఇష్టానుసారంగా తమకు సంబంధించిన వస్తువులు లోడింగ్ అన్లోడింగ్ జరుగుతూనే ఉంటాయి. శనివారం నాడు అమర్ జ్యోతి మిషనరీ కార్పొరేషన్ కి సంబంధించిన సిబ్బంది వాహనదారులు వెళ్లకుండా ట్రాఫిక్ జామ్ చేసి తమకు సంబంధించిన మిషనరీ అన్లోడ్ చేస్తున్నారు. తక్షణమే అధికారులు ఇలాంటి వారి మీద తగు చర్యలు తీసుకొని ట్రాఫిక్కు సంబంధించిన సమస్యలను పరిష్కరించి మరలా ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు వాహనదారులు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ ఘనంగా జన్మదిన వేడుకలు



**బాలానగర్ మార్చి 24 ( పీపుల్స్ న్యూస్)** :మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూలల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్, వైస్ చైర్మన్ మదన్ మోహన్, టీపీసీసీ కార్యదర్శి జావేద్ అలీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు జల్లా శివ, ప్రకాష్, కిరణ్ కుమార్ తదితరులు హాజరై ప్రీతమ్ ను మర్యాదపూర్వకంగా అభినందించారు. కార్యక్రమం సందర్భంగా కేక్ కట్ చేసి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రీతమ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండి పని చేస్తూ, ముఖ్యంగా ఎస్సీ వర్గాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ వేడుకలో పాల్గొన్న అభిమానులు ప్రీతమ్ కు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకున్నారు.

# కల్లు గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

**తక్షణమే ఐదువేల కోట్లు బడ్జెట్ లో కేటాయించాలి**
**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు**
**గుండెబోయిన రవిగౌడ్**
**కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**
**కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన**
**కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత**




**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 23 (పీపుల్స్ న్యూస్)** ఎన్నికల ముందు కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీల్లో ఏ ఒక్క హామీకూడ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని వారు అన్నారు. గత ప్రభుత్వంలో కేటాయించిన 97 కోట్ల రూపాయల కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసి మిగతా 79 కోట్ల రూపాయలు ఖర్చు చేయకుండా ఉన్నాయని వారన్నారు అవి ఈ నెలాఖరులోగా ఖర్చు చేస్తేనే ఉపయోగపడతాయని లేకుంటే లాప్స్ అయ్యే అవకాశం ఉందని కాబట్టి తక్షణమే ఆ డబ్బులను కల్లుగీత కార్మిక సంక్షేమానికి ఖర్చు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 2026/27 బడ్జెట్లో కల్లు గీత కార్మిక సంక్షేమ రంగానికి 5000 కోట్లు కేటాయించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియా లో తాళ్లు ఎక్కుతున్న కల్లు గీత కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా వృత్తి పింఛన్ ఇవ్వాలని తాడి చెట్ల పెంపకానికి భూమి కొనుగోలు పథకం కింద 10 ఎకరాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న 11 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని కొత్తగా 10 లక్షల జీవో జారీచేయాలని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు రుద్రబోయిన మల్లేశం గౌడ్ గోవిందరావు పేట మండల కార్యదర్శి వత్సవాయి సారయ్య తాడ్వాయి మండల కార్యదర్శి తిర్రి సంపత్ గౌడ్ ములుగు మండల కార్యదర్శి మునిగాల సురేష్ గౌడ్ వెంకటాపూర్ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు పులిరమేష్ గౌడ్ ఏటూరునాగారం మండలకార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు చిక్కా అశోక్ గౌడ్ , గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లోకిని రాజు సేవలు అభినందనీయం

**స్వర్ణ నంది అవార్డు పొందడం ఎరుకల జాతికి గర్వకారణం**
**-ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి**







**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 23(పీపుల్స్ న్యూస్)** పూలే,అంబేడ్కర్ ఆలోచనలను పుణికి పుచ్చుకొని రాజ్యాంగ పరంగా రావలసిన హక్కుల కోసం ఆదివాసి ఎరుకల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతున్న లోకిని రాజు సేవలు అభినందనీయమని ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి అన్నారు. సోమవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. లోకిని రాజు సామాజిక సేవలను గుర్తించి ఆదివారం ఖమ్మం వేదికగా మొగిలి , ఎన్ ఎస్ ఎంటర్టైన్మెంట్ అసోసియేషన్ చేతుల మీదుగా స్వర్ణ నంది ఉగాది పురస్కార అవార్డు తీసుకోవడం ఎరుకల జాతికి గర్వకారణం అని పేర్కొన్నారు. గత 25 సంవత్సరాల నుండి, ఆదివాసి తెగల కోసం ఆదివాసీలకు, ఆదివాసి ఎరుకల తెగకు ఏ సమస్య వచ్చిన పరిష్కారం అయ్యేంతవరకు అండగా నిలబడే గొప్ప వ్యక్తి గా రాజుకు పేరుందన్నారు. ఎరుకల నాంచారమ్మ జాతరను 8 సంవత్సరాల నుండి ప్రతి ఏటా జరిపించి ఎరుకల కులస్తులను ఏకం చేశాడన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రాజు చేస్తున్న సేవలను గుర్తింపు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు ముమ్ముందు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి ఎరుకల ఆత్మ గౌరవాన్ని దశదిశల చాటాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ భాస్కర్,జిల్లా ప్రధాన కార్యదర్శి

# తెలంగాణ పర్యాటక ప్రాంతాల ప్రాచుర్యానికి యూకే ట్రావెల్ రైటర్ సందర్శన





**(రామప్ప) ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 23( పీపుల్స్ న్యూస్)** తెలంగాణ పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో యూకేకు చెందిన అంతర్జాతీయ ట్రావెల్ రైటర్ రాబర్ట్ పార్కర్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ ఆహ్వానించింది. తెలంగాణలోని పర్యాటక, సాంస్కృతిక విశేషాలు, స్థానిక వంటకాల ప్రాముఖ్యతపై అంతర్జాతీయ మ్యాగజిన్లలో వ్యాసాలు రాయడానికి ఆయన రాష్ట్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా సోమవారం ములుగు జిల్లాలోని ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపు పొందిన రుద్రేశ్వర ( రామప్ప ) ఆలయాన్ని సందర్శించారు. పర్యటన సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, కాకతీయుల కళా సంపద, శిల్పకళా వైభవం, ప్రపంచ వారసత్వ గుర్తింపు రామప్ప దేవాలయానికి ఏ విధంగా వచ్చింది దేవాలయ ప్రాముఖ్యత ఫ్లోటింగ్ బ్రిక్స్ సౌండ్ బాక్స్ టెక్నాలజీ ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్ తదితర అంశాల గురించి పేరిణి శివతాండవం, పర్యాటక ప్రాముఖ్యతపై రాబర్ట్ పార్కర్‌కు వివరించారు. తెలంగాణను ఎందుకు సందర్శించాలనే అంశంపై పర్యాటక అవకాశాలు, సాంస్కృతిక సంపద, వివిధ రకాల స్థానిక వంటకాల ప్రత్యేకతలను ఆయనకు అవగాహన కల్పించారు. ఈ పర్యటనలో కళ్యాణ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రతి నిధి, టూరిజం గైడ్ విజయ్, టూరిస్ట్ పోలీస్ అరుణ్, కేంద్ర పురావస్తు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. రాబర్ట్ పార్కర్ తన అనుభవాలను అంతర్జాతీయ వేదికల్లో పంచుకోవడం ద్వారా తెలంగాణ పర్యాటక రంగానికి మరింత గుర్తింపు వచ్చే అవకాశం ఉందని రాబర్ట్ పార్కర్ ఆర్టికల్స్ ద్వారా ఎక్కువ యూరప్ లండన్ దేశస్థులు తెలంగాణను సందర్శిస్తారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో కాగడాల జ్వాలలు బాలానగర్‌లో మారుమోగిన విప్లవ నినాదాలు

**-- ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటీయు నాయకులు రాజశేఖర్,**
**డి.వై.ఎఫ్.ఐ నాయకులు చైతన్య**




**బాలానగర్ మార్చి 24 ( పీపుల్స్ న్యూస్)** దేశభక్తి జ్వాలలను రగిలించే అరుదైన దృశ్యానికి బాలానగర్ వేదికైంది. అమర వీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సోమవారం బాలానగర్ డివిజన్‌లో డి.వై.ఎఫ్.ఐ, ఐద్వా, సిఐటీయు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా కాగడాల ర్యాలీ నిర్వహించారు. రాజుకాలనీ గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ, స్థానిక ప్రధాన వీధుల గుండా ఉత్సాహభరితంగా సాగింది. చేతుల్లో కాగడాలు పట్టుకుని ముందుకు కదిలిన కార్యకర్తలు "ఇంక్విలాబ్ జిందాబాద్", "భగత్ సింగ్ అమర్ రహే" అంటూ నినాదాలు చేస్తూ ప్రాంతాన్ని మారుమోగించారు. కాగడాల కాంతులతో వీధులు ప్రకాశిస్తూ, దేశభక్తి వాతావరణాన్ని సృష్టించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటీయు నాయకులు రాజశేఖర్, డి.వై.ఎఫ్.ఐ నాయకులు చైతన్య మాట్లాడుతూ "భగత్ సింగ్ చేసిన త్యాగం యావత్ భారతదేశానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు."యువతలో చైతన్యం రగిలించడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం" అని తెలిపారు.వారు ఇంకా మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్మికులపై జరుగుతున్న అన్యాయాలపై పోరాటం అవసరమని స్పష్టం చేశారు. భగత్ సింగ్ కలలు కనిన సమానత్వ సమాజం ఇంకా పూర్తిగా సాకారం కాలేదని, యువత, కార్మికులు, మహిళలు ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేస్తూ భగత్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కాగడాల ర్యాలీని చూసేందుకు స్థానిక ప్రజలు కూడా భారీగా చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మణిదీప్, ఐద్వా నాయకురాళ్లు విజయ, భాగ్యలక్ష్మి, ఉమారాణి, సిఐటీయు నాయకులు శంకర్, ధర్మారావు, రాము, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. భగత్ సింగ్ ఆలోచనలు కేవలం చరిత్ర పుటల్లోనే కాదు... నేటి సమాజంలో కూడా మార్గదర్శక శక్తిగా నిలుస్తున్నాయని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటం కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. యువత ఒక్కటైతే మార్పు సాధ్యం... ఇదే ర్యాలీ సందేశం!

# షాహిద్ సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**-- సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ**




**బాలానగర్ : మార్చి 24 ( పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలానగర్ మండల పరిధిలోని శ్రీశ్రీ నగర్‌లో పార్టీ కార్యాలయంలో అమర వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు గౌరవప్రదంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ మాట్లాడుతూ, భగత్ సింగ్ ఆశయాలను నేటి యువతరానికి స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు సమసమాజ నిర్మాణం కోసం యువతరం కృషి చేయాలని, స్వాతంత్ర్య సంగ్రామంలో భగత్ సింగ్ పోరాటాలు, త్యాగాలు యువతకు మార్గదర్శకంగా నిలవాలని ఆయన అన్నారు. అలాగే నేటి యువకులు భగత్ సింగ్ ఆలోచనలు, ఆదర్శాలను ఆచరణలో పెట్టుకుని సమాజాభివృద్ధికి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ నగర్ సీపీఐ శాఖ కార్యదర్శి కె. మనోచారి, గంగన్న, రాములు, సరోజ, ఉమారాణి, నాగమణి, ఛాయ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో మొగుళ్లపల్లి నాయకులు



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మార్చి 23( పీపుల్స్ న్యూస్) :**ఎన్నికల ముందు 6 గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం..ఇచ్చిన హామీల అమలులో మాత్రం పూర్తిగా విఫలమైందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర కమిటీ సోమవారం చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మొగుళ్ల పల్లి మండలంలోని బీజేపీ రాష్ట్ర నాయకులు చదువు రాంచంద్రారెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు వేముల రాజా గౌడ్ ల నేతృత్వంలో బీజేపీ నాయకులు చలో అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చదువు రాంచంద్రారెడ్డి మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన బూటకపు వాగ్దానాలను ప్రజలలో ఎండగట్టి, అట్టి వాగ్దానాలను అమలు చేసేంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ యుద్ధం చేస్తుందని హెచ్చరించారు. అమలు కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను వంచిస్తుందన్నారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు రామ్ చందర్ రావుతో కలిసి అసెంబ్లీ వద్ద వారు అరెస్ట్ అయ్యారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరం

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,**




**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 23 ( పీపుల్స్ న్యూస్):**భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ " కార్యక్రమంలో భాగంగా ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించబడుతోంది. ఈ శిబిరాన్ని హన్మకొండకు చెందిన శరత్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ కంటి పరీక్షల శిబిరం రేపు అనగా ఈనెల 24 ఉదయం 9 గంటలకు, సింగరేణి కమ్యూనిటీ హాల్, బస్టాండ్ పక్కన నిర్వహించబడుతుంది. రోడ్డు ప్రమాదాలను నివారించడం, డ్రైవర్ల కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వారి ప్రాణ భద్రతను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా ఉంది. డ్రైవర్లు తమ కంటి చూపును పరీక్షించించుకొని అవసరమైన చికిత్స పొందేందుకు ఇది మంచి అవకాశం. జిల్లాలోని ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్లు అందరూ ఈ శిబిరానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

# మేడారం లో అక్రమ వలసలు ఆపాలి

**పేసా చట్టాల అమలు తప్పనిసరి చేయాలి**
**తుడుందెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు పొడెం బాబు**



**ఏటూరునాగారం ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 23 ( పీపుల్స్ న్యూస్)** మేడారం ప్రాంతంలో అక్రమ వలసలను అరికట్టి గిరిజన హక్కులను కాపాడాలని తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఐటీడీఏలో నిర్వహించిన ప్రజాదర్బార్, గిరిజన దర్బార్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మేడారం పూర్తిగా షెడ్యూల్డ్ ప్రాంతం అని పేర్కొన్నారు. పొడెం బాబు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో నివాసం ఉండాలంటే చట్టాలకు లోబడి ఉండాలని తెలిపారు. 1/59, 1/70 ఎల్ టి ఆర్ చట్టాలు, పేసా గ్రామ సభ తీర్మానాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రస్తుతం ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారు చట్టాలను ఉల్లంఘిస్తూ భూములు కొనుగోలు చేసి బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని ఆరోపించారు. అక్రమ వలసలపై ఆందోళన కొప్పుల రవి మాట్లాడుతూ, ఈ పరిస్థితి కొనసాగితే గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రమాదంలో పడతాయని తెలిపారు. మేడారం ప్రాంతంలో ఆదివాసుల మనుగడకే ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేసా గ్రామ సభ అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. వన్ బై సెవెంటీ చట్టం ప్రకారం భూముల కొనుగోలు, విక్రయాలు జరగాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ప్రత్యేక జీవో తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ములుగు జిల్లా ప్రెసిడెంట్ నల్లెబోయిన లక్ష్మణ్ దొర, జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం కోటి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ని బెల్లి గణేష్, కొప్పుల జగన్, వంక నరేష్, బొచ్చు ప్రకాష్, బాడిశే ఆదినారాయణ, తుర్స చంటి దొర, కోరేం మొగిలి తదితరులు పాల్గొన్నారు."

# ప్రజాయుత సమస్యలపై పోరాటానికి సంకెళ్లా?


**ఇలా అరెస్టులు చేయడం రాజ్యాంగబద్ధమైన హక్కులను కాలరాయడమే...**
**అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికే అవమానం....**
**-బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మార్చి 23 (పీపుల్స్ న్యూస్):**ఇచ్చిన హామీలను నెరవేర్చి అమలు పరచకపోతే ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై గళమెత్తి, ప్రజల తరపున ఉద్యమాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులను ఎక్కడికక్కడే రాత్రుళ్లు అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికే అవమానమని బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారతదేశ స్వాతంత్రం కూడా బ్రిటిష్ వారిపై శాంతియుతంగా పోరాటాలు, నిరసనలు, నిరాహార దీక్షల వల్లే బ్రిటిష్ దాస్య శృంఖలాల నుండి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని గుర్తు ఎరగాలని, అందుకు విరుద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సమస్యలు, ప్రభుత్వం ఇచ్చిన హామీల గురించి అడిగితే, నిరసన కార్యక్రమాలు చేపడితే అరెస్టులు,సంకెళ్లు, ఇళ్లలోనే ముందస్తు అరెస్టులు ఇది ప్రజా స్వామ్యానికే అవమానం అన్యాయమని మల్లారెడ్డి మండిపడ్డారు. నేడు భారతీయ జనతా పార్టీ చేపట్టిన నిరసన దీక్షలో భాగంగా అసెంబ్లీకి చేరి సమస్యల పరిష్కారాలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలపై గళమెత్తిన రాజకీయ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎక్కడికక్కడ రాత్రుళ్లు అరెస్టు చేయాడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఇకముందు ఇలాంటి అప్రజాస్వామ్య ధోరణి విడనాడి, ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి, ప్రజల కష్ట నష్టాలను దూరం చేసి, పేద ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అరెస్టులు రాజ్యాంగ బద్ధంగా ప్రజల హక్కులను కాలరాయడమే అవుతుందని ,ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై, రాజ్యాంగంపై నమ్మకం ఉందా..? లేదా..? లేకుంటే రాజ్యాంగ తరగతులు నిర్వహించి రాజ్యాంగం కల్పించిన హక్కులను వివరించి ఇకముందు ముందస్తు అరెస్టులు కాకుండా సమస్యలపై స్పందించి హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# గౌడ జాతిలో పుట్టిన ఆణిముత్యం..భీమగాని వంశంలో జన్మనెత్తిన కోహినూర్ వజ్రం

**-సినీ రంగంలో ఉత్తమ సేవలకు అరుదైన గౌరవం**
**-గద్దర్ అవార్డుకు ఎంపికైన భీమగాని సుధాకర్ గౌడ్**
**-సమాజ సేవలో వంశోద్ధారకులుగా విలువను పెంచుతున్న ఆ నలుగురు**




**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 23 (పీపుల్స్ న్యూస్):** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎల్కుర్తి హవేలీ గ్రామంలో భీమగాని లక్ష్మి-సమ్మయ్య గౌడ్ దంపతులకు జన్మించిన ఆ నలుగురు ఆణిముత్యాలు సమాజ సేవలో పరితపిస్తూ..వంశోద్ధారకులుగా విలువను పెంచుతున్నారు. పుట్టిన ఊరు, కనిపించిన తల్లిదండ్రులు, విద్య నేర్పిన గురువులు, తోటి స్నేహితులు గర్వపడేలా సమాజానికి సేవలు చేస్తున్నారు. ఈ క్రమంలో భీమగాని లక్ష్మి-సమ్మయ్య గౌడ్ దంపతులకు మొదటి సంతానంగా జన్మించిన భీమగాని సుధాకర్ గౌడ్ సినీ రంగంలో రాణిస్తున్నారు. తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ లో ఉత్తమ దర్శకుడిగా, నిర్మాతగా ఎంపికైనాడు. శనివారం హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఉత్తమ గద్దర్ అవార్డును అందుకున్నారు. సినీ రంగంలోనే కాకుండా తన తల్లి అయినటువంటి కీర్తిశేషులు భీమగాని లక్ష్మి పేరు మీద లక్ష్మి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ..పేద విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతున్నారు. అదేవిధంగా 10వ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులకు నగదు తో పాటు శాలువాలతో ఘనంగా సత్కరించి, విద్యలో రాణించేందుకు ప్రోత్సహిస్తున్నారు. అలాగే వరంగల్ నగరంలో ఎన్నో విద్యా సంస్థలు ఏర్పాటు చేసి పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారు. అంతేకాకుండా వరంగల్ నగరంలో బీఈడీ కాలేజీని స్థాపించి ఎంతోమంది యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేస్తున్నారు. ఇలా సమాజానికి సేవలు చేస్తూ..పేద విద్యార్థులను ప్రయోజకులుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న గౌడ జాతిలో పుట్టిన ఈ కోహినూర్ వజ్రంకు తోడు తన తమ్ముళ్లయిన భీమగాని యాదగిరి గౌడ్ భీమగాని రామచందర్ గౌడ్, భీమగాని సుధాకర్ గౌడ్ లు సైతం అన్న బాటలోనే సమాజానికి సేవలు చేస్తూ పేరు ప్రఖ్యాతులు గడిస్తున్నారు. తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ లో ఉత్తమ దర్శకుడిగా, నిర్మాతగా ఎంపికైన..గౌడజాతి ఆణిముత్యం భీమ గాని సుధాకర్ గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గోప హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లు ఈ సందర్భంగా అభినందించారు.

# బీసీ సబ్ ప్లాన్ చట్టం చేయాల్సిందే

**-బడ్జెట్లో వివక్షత చూపించి అవమానించారు**
**-కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కారు**
**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మార్చి 23 (పీపుల్స్ న్యూస్):** అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను నమ్మించి గద్దెనెక్కిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలపై అన్ని రంగాల్లో వివక్షత చూపిస్తూ నయవంచనకు గురి చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్, ఈసారి ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్లో కూడా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. బీసీల సంక్షేమానికి 2 వేల కోట్లు కేటాయించాలని, చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకురావాలని, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించడం కోసం 10 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని తాము డిమాండ్ చేస్తూనే వస్తున్నామన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. బీసీలకు బడ్జెట్లో బిక్షగా కాకుండా..ఒక హక్కుగా దక్కాలంటే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరిగా బీసీలకు కూడా చట్టబద్ధమైన సబ్ ప్లాన్ తీసుకురావడానికి తక్షణమే అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించాలని మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్లో బీసీలకు కేవలం రూ.12,500 కోట్లు కేటాయించి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయానికి గురిచేసిందన్నారు. జనాభాలో 60 శాతం ఉండి, తమ చెమటతో రాష్ట్ర ఖజానాను పెంచే బీసీలకు కేవలం 3.85 శాతం బడ్జెట్ మాత్రమే కేటాయించడం దేనికి నిదర్శనమన్నారు. ఈ బడ్జెట్ తో 60 శాతం ఉన్న బీసీలు ఏ రకంగా అభివృద్ధి చెందుతారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాజానికి వివరించాలన్నారు. అలాగే బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా బీసీలను నమ్మించి నట్టేట ముంచిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ తెలంగాణలో చేపట్టిన జోడోయాత్రలో భాగంగా జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వారికి దక్కాలనే సూత్రం రాష్ట్రంలో అమలు కావడం లేదని, తాము అధికారంలోకి వస్తే జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన రాహుల్ గాంధీ హామీలను తుంగలో తొక్కి రాష్ట్ర ప్రభుత్వం మూడవసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కూడా 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 3.85 శాతం మాత్రమే అతి తక్కువ నిధులను కేటాయించినందుకు సిగ్గుపడాలన్నారు. బీసీలు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి లెక్క లేకుండా పోయిందని, రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన బీసీలను మోసం చేస్తున్నాయన్నారు. బహుజన సమాజమంతా ఏకమై అగ్రవర్ణ ఆధిపత్య పార్టీలను కాలగర్భంలో కలిపాలని, బీసీ జెండా ఎజెండాతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.

# అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**ఖమ్మం/మధిర/మార్చి23/(పీపుల్స్ న్యూస్ ):**అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, బీమా ప్రకారం సొమ్ము వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటించారు. అందులో భాగంగా మధిర మండలం ఆత్కూరు లోని అగ్నిప్రమాదానికి గురైన శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద ఘటన జరిగిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు, మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు నుంచి సమాచారం తీసుకున్నారు. అనంతరం కోల్డ్ స్టోరేజీలో ఘటనలో నష్టపోయిన మిర్చి బాధితులతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ శీతల గిడ్డంగిలో రికార్డు ప్రకారం ఉన్న మిర్చి సంబంధిత రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం బీమా ద్వారా అందించాలని అధికారులకు ఆదేశించారు. మధిర మార్కెట్ లో కూడా మిర్చి అమ్మకాలు, కొనుగోలు ఖమ్మం మాదిరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో మళ్లీ మంటలు చెలరేగకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పూర్తిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు.

# ప్రజా ప్రభుత్వం...ప్రజా బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది...

**తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహద పడే చక్కటి బడ్జెట్ ఇది.....**
**గత ప్రభుత్వం 8లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది....**
**బడ్జెట్ లో రెండవ సింహ భాగం అప్పులకు మిత్తిలు కట్టెందుకే ఖర్చు అవుతుంది....**
**ప్రదానంగా సోషల్ సర్వీస్ పైన లక్షా 06వేల కోట్లు ఖర్చు.....**
**6గ్యారెంటీల అమలుకు 50వేల 713 కోట్ల కేటాయింపు.....**
**వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ నిధుల కేటాయింపు జరిగింది.....**
**ప్రతిపక్షాలు ఉనికి కోసమే చౌకబారు విమర్శలు చేస్తున్నారు.....**
**ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ కొత్త పథకాలకు శ్రీకారం....**
**రాష్ట్రంలోని కోటి 15లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ భీమా పథకం వర్తింపు.....**
**ఈ ఏడాది కొత్తగా 2లక్షల పెన్షన్లు మంజూరు.....**
**రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఊయోగపడే బడ్జెట్ ను రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క లకు మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు ధన్యవాదాలు తెలిపారు.**




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మార్చి 23 (పీపుల్స్ న్యూస్)** మొగుళ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి దోహదడే బడ్జెట్ అని కొనియాడారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 3లక్షల 24వేల కోట్ల బడ్జెట్ లో సోషల్ సర్వీస్ పైన లక్షా 05 వేల ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రెండవ సింహ భాగం అప్పులకు మిత్తిలు కట్టెందుకే ఖర్చు అవుతున్నాయన్నారు. అలాగే 6గ్యారెంటీల అమలుకు 50వేల 713కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఉనికి కోసమే బడ్జెట్ పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ళు అధికారంలో ఉండి 8లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. గడిచిన 12ఏళ్లలో తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వని బీజేపీ కూడా బడ్జెట్ పై విమర్శలు చేయడం విడ్డురంగా ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చట్టబద్దంగా, న్యాయబద్దంగా వచ్చేవి కాకుండా అదనంగా ఒక్క రూపాయి అయినా ఇచ్చారో బీజేపీ మంత్రులు, ఎంపిలు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటూ సవతి తల్లి ప్రేమ చూపుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా కొత్త పథకాలకు శ్రీకారం చూడుతోందని తెలిపారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ భీమా పథకాన్ని వర్తింపజేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా ప్రతీ కుటుంబానికి 5లక్షల భీమా సదుపాయం కలగనుందని తెలిపారు. ఈ పథకం దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో అమలు కాబోతుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. దేశంలోనే ఎక్కడా లేనన్ని గురుకులాలు మన రాష్ట్రంలోనే ఉన్నాయని, యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు తోడు ఈ విద్యా సంవత్సరం నుండి తెలంగాణ పబ్లిక్ పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇందులో భాగంగానే విద్యారంగానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 2లక్షల పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా బడ్జెట్ రూపొందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కలకు రాష్ట్ర ప్రజల పక్షాన ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# నేటి యువతకు స్ఫూర్తి, విప్లవ వీరుడు భగత్ సింగ్

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్



**ఖమ్మం /నేలకొండపల్లి/మార్చి 23/పీపుల్స్ న్యూస్ )**సామ్రాజ్య వాదానికి, మతోన్మాదాన్ని కి వ్యతిరేకంగా యువత ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్ పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు షాహిద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతిని ఏఐవైఫ్ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం కర్నాటి కృష్ణయ్య భవనం లో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి భాను ప్రసాద్ మాట్లాడారు.... భగత్ సింగ్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాకుండా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దోపిడి వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు న్నారు. నేటి పరిస్థిలో ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద శక్తులు తమ అధిపత్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని, కార్పొరేట్ దోపిడీ ప్రజలపై ప్రారంభిస్తుందని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద శక్తులు ప్రజలను మతాల పేరుతో విభజించి సామాజిక ఐక్యతను దెబ్బతీస్తున్నాయని తెలిపారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాంతరంగిక భద్రత, రక్షణ కు విగాథం కలిగించే విధంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని, భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలు లేకుండా మళ్లీ సామ్రాజ్యవాద కబంధహస్తాలకిందకి దేశాన్ని నెట్టివేస్తున్నారన్నారు.బ్రిటిష్ సామ్రాజ్యవాధాన్ని గడగడలాడించిన విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ స్ఫూర్తితో బలమైన సామ్రాజ్య వాద వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, ఏఐవైఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, సిపిఐ టౌన్ నాయకులు కాశబోయిన అయోధ్య, ఎస్ కే. సలాం, బి. మాధవరావు ఏఐవైఫ్ మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైలులో మరచిన లక్షల విలువైన బ్యాగ్...

## ఆర్పిఎఫ్ అప్రమత్తతతో సురక్షితంగా యజమానికి! రామగుండంలో చోటుచేసుకున్న విశేష ఘటన




**గోదావరిఖని, మార్చి 22 (పీపుల్స్ న్యూస్):**రైలులో ప్రయాణిస్తుండగా అనుకోకుండా వదిలిపోయిన లక్షల రూపాయల విలువైన బ్యాగ్‌ను ఆర్పిఎఫ్ సిబ్బంది అప్రమత్తతతో గుర్తించి, యజమానికి సురక్షితంగా అప్పగించిన ఘటన రామగుండం పరిధిలో చోటుచేసుకుంది.సాధారణ తనిఖీల్లో కనిపించిన అనాథ బ్యాగ్ రైలు నంబర్ 12724 బయలుదేరిన తర్వాత, సాధారణ రౌండ్లు నిర్వహిస్తున్న సమయంలో విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్ (ఎజ-047) రామగుండం వద్ద ఒక అనుమానాస్పద లగేజీ బ్యాగ్‌ను గమనించారు. వెంటనే అప్రమత్తమై దానిని స్వాధీనం చేసుకున్నారు. వీడియో రికార్డింగ్ మధ్య భద్రతా తనిఖీ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి భద్రతా చర్యల మధ్య బ్యాగ్‌ను వీడియో రికార్డింగ్‌తో తనిఖీ చేశారు. యజమాని వివరాలు కనుగొనే క్రమంలో బ్యాగ్‌లో ఉన్న మొబైల్ ఫోన్‌కు వచ్చిన కాల్ కీలకంగా మారింది. ఒక ఫోన్ కాల్‌తో బయటపడిన యజమాని వివరాలు ఆ కాల్ ఆధారంగా బ్యాగ్ యజమాని వాంకుడోత్ సురేష్ (సన్నాఫ్ లాల్ సింగ్), గంగానగర్, హనుమాన్ దేవాలయం సమీపం, గోదావరిఖని నివాసి అని గుర్తించారు. వెంటనే అతనికి సమాచారం అందించారు. లక్షల విలువైన వస్తువులు సురక్షితం బ్యాగ్‌లో ఉన్నవి:రెండు బంగారు గొలుసులు (15 గ్రాములు చొప్పున) – – 4,00,000 నగదు -- 30,000 సాంసంగ్ గెలాక్సీ మొబైల్ -- 30,000 సోనీ బ్లూటూత్ హెడ్‌ఫోన్స్ -- 5,200 ఇతర బట్టలు, మొత్తం విలువ సుమారు 4,65,200గా అంచనా. ఆర్పిఎఫ్ కార్యాలయంలో భద్రపరిచి అప్పగింత రికవరీ చేసిన బ్యాగ్‌ను ఆర్పిఎఫ్ కార్యాలయంలో భద్రంగా ఉంచి, యజమాని రాగానే సరైన రసీదు తీసుకుని అప్పగించారు. ఆర్పిఎఫ్‌కు యజమాని కృతజ్ఞతలు,తన విలువైన వస్తువులు తిరిగి అందుకోవడంతో యజమాని వాంకుడోత్ సురేష్ ఆర్పిఎఫ్ సిబ్బంది నిజాయితీ, చాకచక్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రతలో ఆర్పిఎఫ్ కీలక పాత్ర ఈ ఘటన ద్వారా రైల్వే ప్రయాణికుల భద్రతలో ఆర్పిఎఫ్ సిబ్బంది ఎంత అప్రమత్తంగా,బాధ్యతతో పని చేస్తున్నారో మరోసారి స్పష్టమైంది.

# కదిలిన సింగరేణి యంత్రాంగం.. పునఃప్రారంభమైన ఎస్టీపీలు...

**పెద్దపల్లి మార్చి 23 (పీపుల్స్ న్యూస్)** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో మురుగునీటి శుద్ధి ప్లాంట్ల (STP) దుస్థితిపై ఇటీవల వెలువడిన కథనం అధికార వర్గాల్లో పెను సంచలనం సృష్టించింది. కాలుష్య కోరల్లో చిక్కుకున్న పట్టణ ప్రజల గోడును, అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన వార్తకు స్పందనగా సింగరేణి యాజమాన్యం జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టాయి. ఫలితంగా నెలల తరబడి మూతపడిన ప్లాంట్లు ఇప్పుడు పూర్తిస్థాయిలో పునఃప్రారంభమై, మురుగునీటిని శుద్ధి చేస్తున్నాయి.యుద్ధప్రాతిపదికన మోటార్ల బిగింపు
2/100 కె ఎల్ డీ ఎస్టీపీ ప్లాంట్‌లో మోటార్ల చోరీ కారణంగా గత అక్టోబర్ నుండి శుద్ధి ప్రక్రియ నిలిచిపోయిన విషయం తెలిసిందే. పోలీసులు మోటార్లను రికవరీ చేసినప్పటికీ, వాటిని తిరిగి అమర్చడంలో అధికారులు చూపిన నిర్లక్ష్యాన్ని వార్తా కథనం ఎత్తిచూపింది. ఈ వార్త ప్రచురితమైన వారం తిరగకముందే సింగరేణి సివిల్, ఎలక్ట్రికల్ విభాగం అధికారులు రంగంలోకి దిగారు. రికవరీ చేసిన హై-కెపాసిటీ మోటార్లను యుద్ధప్రాతిపదికన ప్లాంట్‌లో బిగించి, ట్రయల్ రన్ నిర్వహించి, ప్రస్తుతం నిరంతరాయంగా మురుగునీటిని శుద్ధి చేస్తున్నారు.కాలుష్య కోరల నుండి విముక్తి – రైతుల హర్షం:
ఎస్టీపీలు పనిచేయకపోవడం వల్ల మురుగునీరు నేరుగా జనాగామ, సుందిళ్ల చెరువుల్లోకి చేరి చేపలు చనిపోవడం, పంట పొలాలు దెబ్బతినడంపై స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.
వార్త వెలువడిన తర్వాత ప్లాంట్లు ప్రారంభం కావడంతో:
శుద్ధి చేసిన నీరు: ప్రస్తుతం ప్లాంట్ల నుండి వస్తున్న శుద్ధి చేసిన నీటిని సింగరేణి నర్సరీలకు, పారిశ్రామిక అవసరాలకు మళ్లిస్తున్నారు.పంటలకు మేలు: కలుషిత నీరు ఆగిపోవడంతో సమీప పంట పొలాలకు మేలు జరుగుతోంది. పర్యావరణ కాలుష్యం గణనీయంగా తగ్గుముఖం పట్టింది.ఆరోగ్య భద్రత: దోమల వ్యాప్తి, దుర్వాసన తగ్గి స్థానిక కాలనీల ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.కఠిన నిఘా, భవిష్యత్తు ప్రణాళిక తిరిగి ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు:సిసి కెమెరాల నిఘా: ప్లాంట్ల వద్ద భద్రతను పెంచి, 24/7 సిసి కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేశారు.నిర్వహణ కమిటీ: ఎస్టీపీల పనితీరును ప్రతి వారం పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక ఇంజనీరింగ్ టీమ్‌ను నియమించారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తనిఖీలు: వార్త ప్రచురణ తర్వాత పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ప్లాంట్లను సందర్శించి, నీటి నాణ్యతను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్య, ఒక్క వార్తతో కొలిక్కి రావడంపై స్థానిక ప్రజలు మరియు కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. "అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన మీడియా సామాజిక బాధ్యతను నెరవేర్చింది" అని స్థానికులు కొనియాడుతున్నారు. ప్రస్తుతం అన్ని ఎస్టీపీలు పర్ఫెక్ట్‌గా పని చేస్తూ పట్టణాన్ని కాలుష్య రహితంగా మారుస్తున్నారు








# రాజీ మార్గమే..రాజ మార్గం

## -గొడవలు వద్దు..రాజీ పడడమే ముద్దు -వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు



**(వెంకటాపూర్ )ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 23 (పీపుల్స్ న్యూస్)** రాజీమార్గమే.. రాజమార్గమని, గొడవలు వద్దు.. రాజీ మార్గమే ముద్దని వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు అన్నారు. మార్చి 28న జెఎస్సీఎం ములుగు కోర్టులో నిర్వహించబోయే నేషనల్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపూర్ పరిధిలోని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లోని తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ చల్లా రాజు మాట్లాడారు. గొడవలు వద్దు..రాజీపడడమే ముద్దని, వివాదాలు అనేవి పెంచుకోవా లంటే జీవిత కాలమంతా కొనసాగుతాయని, ఒకవేళ ఇంతటితో కలిసి ఉంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే గొడవలు సమసిపోతాయని, వివాదాలు కావాలో..రాజీ పడడం కావాలో తేల్చుకోవాలని ఆయన సూచించారు. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో ఏవైనా కేసులు ఉంటే వాటిని ఇరువర్గాలు కాంప్రమైజ్ చేసుకొని, కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు మరియు ఇతర రాజీ పడదగ్గ కేసులను లోక్ అదాలత్ లో కాంప్రమైజ్ చేసుకొని క్లోజ్ చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని కేసులు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ కేసుల పరిష్కారం కోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డును తీసుకొని కోర్టుకు హాజరుకావాలని కోరారు.

# వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

## -ఎస్ఐ చల్లా రాజు



**(వెంకటాపూర్ )ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 23 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ చల్లా రాజు నేతృత్వంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో 66 మంది మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నందు వలన వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చిన అనంతరం సోమవారం ములుగు కోర్టులోని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా.. మెజిస్ట్రేట్ వారికి తగిన మొత్తంలో జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలను నడపడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని, దీంతో కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడి, కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు.

# రామప్ప హుండీ ఆదాయం ఎంతంటే



**(రామప్ప )ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 23 (పీపుల్స్ న్యూస్):**రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు సోమవారం జరిగింది నోట్ల రూపేనా రూ 6,89,040, నాణెములు ద్వారా రూ 1,03,127 ఆదాయం వచ్చినట్లు కార్య నిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ తెలిపారు మొత్తం ఆదాయం రూ 7,92,128 వచ్చినట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో అర్చకులు హరీష్ శర్మ ఉమా శంకర్ స్థానిక సర్పంచ్ చల్ల గోండ రాజు కార్యదర్శి రేవతి సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా వాణి లో ప్రజా సమస్యలపై ఆల్విన్ కాలనీ డీసీ కి ఫిర్యాదు.






**కూకట్ పల్లి, మార్చి 23 (పీపుల్స్ న్యూస్) :** మూసాపేట్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో రాజన్న టీమ్ సభ్యులు బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసి పలు ప్రధానమైన సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ బండలోని కొత్త వాటర్ ట్యాంకు వద్ద రోడ్డు వేసి చాలా రోజులు అయినా కూడా పేరుకుపోయిన మట్టిని తొలగించలేదని వెంటనే తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇట్టి వాటర్ ట్యాంక్ నుండి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ వాటర్ సప్లై అవుతున్న తరుణంలో వాటర్ ట్యాంక్ వద్ద భద్రత కరువైందన్నారు. రాత్రి సమయంలో గంజాయి తాగే బ్యాచ్ లు కూర్చొని గంజాయి సేవించడంతో పాటు స్థానికులకు అభద్రతను కల్పిస్తున్నారని, ఇట్టి వాటర్ ట్యాంక్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. 24 గంటలు వాచ్మెన్ ఉంచడం ద్వారా అసాంఘిక చర్యలు ఏవి జరగకుండా స్థానికులకు మేలు చేయగలరని కోరారు. ఎల్లమ్మ బండలో భారతీయ విద్యాలయ స్కూల్ వద్దగల కమ్యూనిటీ హాల్ నందు కొంతమంది వ్యక్తులు ఇష్టారాజ్యంగా వారి పార్టీ బ్యానర్లు కమ్యూనిటీ హాల్ లోపల పెట్టడం , వారి సొంత వాహనాలు అక్కడ పార్కు చేసుకోవడం మిగతా 18 కాలనీల కు చెందిన వాసులకు అందుబాటులో లేకపోవడం చాలా విచారకరంగా మారిందన్నారు. ఇట్టి కమ్యూనిటీ హాల్ అన్ని కాలనీవాసులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వెంటనే ఫ్లెక్సీలను తొలగించి అట్టి వ్యక్తుల చెర నుండి కమ్యూనిటీ హాల్ కి రక్షణ కల్పించి అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డీసీ ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాకేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్కనాగరాజు కు రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డు 2026




**కూకట్ పల్లి, మార్చి 23 (పీపుల్స్ న్యూస్) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ కు చెందిన కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి , పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు కు రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డు 2026 అందుకున్నారు. కలకత్తా నగరం లోని బెహెల శరత్ సదన్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమం లో కర్కనాగరాజు కు అవార్డును భారత మాజీ ఫుట్ బాల్ ప్లేయర్ మెహతాబ్ హుస్సేన్ చేతుల మీదుగా అందుకున్నారు. సోషల్ సర్వీస్ మరియు ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగియరీ లో ఎంపికయ్యారు ఈ సందర్భంగా కర్క నాగరాజు మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తను చేసిన సామజిక సేవలు మరియు ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు నన్ను రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డుకు ఎంపిక చేసినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తో నా పై మరింత భాద్యత పెరిగిందన్నారు. ఈ రోజు నాకు చాలా గర్వంగా మరియు భావోద్వేగంగా ఉంది. రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డు 2026 అందుకోవడం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, నా ప్రయాణంలో నాకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి గుర్తింపు. కలకత్తా నగరంలో మాజీ భారత మాజీ ఫుట్ బాల్ ప్లేయర్ మెహతాబ్ హుస్సేన్ నుండి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం నాకు చాలా గౌరవంగా ఉంది. ఈ క్షణం నా జీవితంలో అత్యంత చిరస్మరణీయమైన మైలురాళ్లలో ఒకటిగా నిలిచిపోతుందన్నారు. సామాజిక సేవ , ట్రేడ్ యూనియన్ నాయకత్వం కోసం ఈ అవార్డు కార్మికుల సంక్షేమం మరియు సమాజ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయాలనే నా నిబద్ధతను బలపరుస్తుంది. నాయకత్వం అనేది పదవి గురించి కాదు, బాధ్యత, అంకితభావం మరియు సేవ గురించి అని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఈ కార్యక్రమంలో బెంగాలీ సినీ నటులు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా షహీద్ భగత్ సింగ్ రాజు గురు సుకుదేవు ల బలిదాన్ దివస్ వర్ధంతి వేడుకలు.



**కుత్బుల్లాపూర్,మార్చి 23 (పీపుల్స్ న్యూస్):** భరత మాత ముద్దు బిడ్డలు షహీద్ భగత్ సింగ్ రాజు గురు సుకుదేవు ల బలిదాన్ దివస్ వర్ధంతి సందర్భంగా దుండిగల్ భగత్ సింగ్ యువసేన ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ యువసేన సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువసేన గౌరవ అధ్యక్షులు గొట్టిముకల రవీందర్ , అధ్యక్షులు ఆకుల విజయ సాయి , కోశాధికారి దారా మహేష్ , కమిటీ సభ్యులు మరి ప్రమోద్ మాజీ కౌన్సిలర్ అమరం గోపాల్ రెడ్డి , మాజీ వార్డ్ మెంబర్ ఆకుల మల్లేష్ , జక్కుల మల్లేష్ , లద్దిపీర్ల సుధాకర్ , వెంకటేష్, ఎరుకల కృష్ణ , నామాల నరేష్ , కుమ్మరి రమేష్ , అవధూత సత్యనారాయణ, తురాయి భాను, తలారి రాజ్ కుమార్, సతీష్, బజరంగ్దళ్ కు సంబంధించిన యువకులు ఈ నాగరాజు, శివకుమార్ ,శ్రీనివాస్ యాదవ్, నవీన్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్కుల్‌లో మిన్నంటిన ఆధ్యాత్మిక వేడుకలు...

**నీలం మధు ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ సీతా రామచంద్రుని ఊరేగింపు..**










**పటాన్ చెరు, మార్చి 23 (పీపుల్స్ న్యూస్) :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు మూడవ రోజైన సోమవారం అత్యంత వైభవం గా నిర్వహించారు. సోమవారం ఉదయం నుండే ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గోపూజ, మూలమంత్ర అనుష్ఠానములు, పురుష సూక్త హవనములు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ దంపతులు స్వయంగా ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని, లోక కల్యాణం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమవారం సాయంత్రం జి టి న్ కాలనీ నుండి ఐలమ్మ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సాగిన విగ్రహాల ఊరేగింపు కనువిందు చేసే సాంస్కృతిక ప్రదర్శనలతో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జై శ్రీ రామ్ నినాదాలతో పుర వీధులు భక్తిభావంతో పులకించిపోయాయి. కేరళ కళాకారుల విన్యాసాలు , శివ తాండవ నృత్యాలు, ఆంజనేయుడి వేషధారణ ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. స్వామి వారి విగ్రహాల ఊరేగింపు లో కేరళ నుండి ప్రత్యేకంగా రప్పించిన కళాకారుల చెండ మేళం గ్రామం అంతటా ప్రతిధ్వనించాయి.పురాణ గాథలను కళ్లకు కట్టేలా ప్రదర్శించిన కథాకళి నృత్యం, వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి, శివ తాండవ నృత్యాలు ఊరేగింపుకు ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను తీసుకుని వచ్చాయి. ఈ సందర్భంగా శ్రీ రామ భక్తి గీతాలకు నీలం మధు దంపతులు మహిళలతో కలిసి కోలాటం ఆడుతూ భక్తి పర్యవశ్యంలో మునిగిపోయారు. ఆద్యంతం భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగ గా జరిగిన ఈ ఊరేగింపు వేడుకలను గ్రామ ప్రజలు ఆసక్తిగా తిలకించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు..

# పెద్దపల్లి జిల్లాలో ఫీల్డ్ అసిస్టెంట్ హామీ పథకంలో అవకతవకలు...!-

## ఎన్నాళ్లుగానో జరుగుతున్న విషయం యువకుడి ఫిర్యాదుతో వెలుగులోకి

**పెద్దపల్లి మార్చి 23 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామపంచాయతీ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో ఎన్నాళ్లుగానో జరుగుతున్న అవకతవకలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. గత కొంతకాలంగా గ్రామంలో ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగకపోయినా, పత్రాల్లో మాత్రం పనులు పూర్తయ్యినట్లుగా నమోదు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇన్నాళ్లుగా గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తూనే ఉన్నా, అధికారికంగా ఎవరూ ముందుకు రాకపోవడంతో విషయం బయటకు రాలేదు.ఇటీవల గ్రామానికి చెందిన ఒక యువకుడు ధైర్యంగా ముందుకు వచ్చి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు రావాల్సిన వేతనాలు సక్రమంగా చెల్లించకపోవడం, కొందరి



పేర్లతో పనులు చూపించి డబ్బులు డ్రా చేయడం, పని చేయని చోట పనులు చేసినట్లు నమోదు చేయడం వంటి అనేక అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.గ్రామంలో వాస్తవంగా పని చేసిన కూలీలకు పూర్తి స్థాయిలో డబ్బులు అందకపోవడం, కొన్ని రోజుల పని చేసినప్పటికీ మస్టర్ రోల్‌లో ఎక్కువ రోజులు చూపించడం, అలాగే కొందరి పేర్లను వారి అనుమతి లేకుండా నమోదు చేసినట్లు కూడా గ్రామస్థులు చెబుతున్నారు. ఈ విషయంపై చాలాకాలంగా గ్రామంలో చర్చ జరుగుతున్నప్పటికీ ఎవరూ అధికారికంగా ఫిర్యాదు చేయక పోవడంతో సమస్య కొనసాగుతూ వచ్చిందని తెలుస్తోంది.ఇటీవల యువకుడు చేసిన ఫిర్యాదు నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు స్పందించి రికార్డులను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఫీల్డ్ అసిస్టెంట్ పనితీరుపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామంలో జరిగిన పనుల వివరాలు, కూలీల హాజరు పట్టికలు, చెల్లింపుల రికార్డులను అధికారులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.గ్రామస్థులు మాత్రం ఉపాధి హామీ పథకం ద్వారా నిజంగా పని చేసిన వారికి న్యాయం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నాళ్లుగానో జరుగుతున్నఈ అక్రమాలు ఒక యువకుడు ధైర్యంగా ముందుకు రావడంతో బయటపడటం పట్ల గ్రామంలో చర్చ జరుగుతోంది. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు...

# 25 వ తేది ఆల్ ఇండియా పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభ వేడుకలు

**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, మార్చి 23, (పీపుల్స్ న్యూస్) :** గచ్చిబౌలి స్టేడియం వేదికగా నిర్వహించనున్న 74వ బి.ఎన్. మల్లిక్ మెమోరియల్ ఆల్ ఇండియా పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్–2026 ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి సోమవారం లోక్ భవన్ లో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి తరలివస్తున్న పోలీసు జట్ల వివరాలను డిజిపి గవర్నర్‌కు వివరించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మెగా టోర్నీ మార్చి 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కానుంది. ఈ వేడుకల్లో భాగంగా వివిధ రాష్ట్రాల పోలీసు బృందాల గౌరవ వందన స్వీకరణ, క్రీడాకారుల మార్చ్ పాస్ట్, ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ పతాకావిష్కరణ వంటి కార్యక్రమాలు ఘనంగా జరగనున్నాయని తెలిపారు. గవర్నర్ ఈ క్రీడలను అధికారికంగా ప్రారంభించనుండగా, ప్రత్యేక కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు కేంద్ర భద్రతా బలగాల నుంచి అత్యుత్తమ ఫుట్‌బాల్ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు ఈ వేదిక సిద్ధమైంది. క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వివిధ రాష్ట్రాల పోలీసు బలగాల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు ఈ పోటీలు దోహదపడనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, స్పోర్ట్స్ ఐజీపీ గజరావు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.





# క్వి నెట్ / విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ మల్టీ లెవల్ మార్కెటింగ్ భారీ కుంభకోణం గుట్టురట్టు

## - 32 మంది నిందితుల అరెస్ట్.

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 23 (పీపుల్స్ న్యూస్) :** దేశవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల మేర ప్రజలను మోసం చేస్తూ, అక్రమ ద్రవ్య చలామణి పథకాలను ప్రోత్సహిస్తున్న 'విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థపై హైదరాబాద్ సిటీ పోలీస్ కి చెందిన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ప్రత్యేక బృందాలు మెరుపు దాడులు నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లో ఏకకాలంలో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 32 మంది నిందితులను అరెస్ట్ చేశారు.గతంలో గోల్డ్ క్వెస్ట్, క్వెస్ట్ నెట్ అని పిలవబడే ఈ సంస్థ, హాంకాంగ్ కేంద్రంగా పనిచేసే QI గ్రూప్'కు చెందిన అనుబంధ సంస్థ. ఈ సంస్థ ప్రధానంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, నిరుద్యోగులు, గృహిణులు , వ్యాపారవేత్తలను లక్ష్యంగా చేసుకుని ఈ మోసాలకు పాల్పడుతోంది.నిందితులు హైటెక్ సిటీలోని ప్రముఖ హోటళ్లలో సమావేశాలు ఏర్పాటు చేసి, ఈ–కామర్స్ వ్యాపారం , పెట్టుబడుల పేరుతో ప్రజలను ఆకర్షిస్తారు. 5 నుండి 10 లక్షల రూపాయల పెట్టుబడి పెడితే, రెండేళ్లలో 3 నుండి 4 కోట్ల రూపాయల లాభం వస్తుందని నమ్మిస్తారు. ప్రారంభంలో వీరు క్వి నెట్ పేరును కానీ, ఇది ఒక మల్టీ లెవల్ మార్కెటింగ్ లేదా బైనరీ పద్ధతి అని కానీ వెల్లడించరు. బాధితులు డబ్బు చెల్లించిన తర్వాత, వారి ప్రమేయం లేకుండానే ఆ మొత్తాన్ని వస్తువుల కొనుగోలుకు మళ్ళిస్తారు. ఇంటికి వస్తువులు వచ్చినప్పుడు, అవి కంపెనీ ఇచ్చిన బహుమతులని నమ్మిస్తూ అసలు పెట్టుబడిని పథకంలోకి మారుస్తారు.ఈ సంస్థ బైనరీ స్కీమ్ (1+2+4+8...) పద్ధతిలో పనిచేస్తుంది. ఇందులో చేరిన వారిని 'ఇండిపెండెంట్ రిప్రజెంటేటివ్స్'అని పిలుస్తారు. కొత్త సభ్యులను చేర్పించడం ద్వారా భారీ కమీషన్లు వస్తాయని ఆశ చూపడం, 'ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధిత) చట్టం, 1978' ప్రకారం నేరం. సుప్రీంకోర్టు సైతం ఇటువంటి పథకాలు సాధ్యం కావని, ఇవి ప్రజలను వంచించే మార్గాలని గతంలోనే స్పష్టం చేసింది. సోమవారం హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు 30 బృందాలుగా విడిపోయి నిర్వహించిన అంతర్రాష్ట్ర ఆపరేషన్‌లో 11 మంది మహిళలతో సహా మొత్తం 32 మందిని అరెస్ట్ చేశారు. వీరిలో అత్యధికులు ఐటీ ఉద్యోగులు కావడం గమనార్హం. ప్రస్తుతం నమోదైన 4 కేసులలో 11 మంది బాధితుల నుండి సుమారు 75 లక్షల రూపాయల నష్టం జరిగినట్లు గుర్తించాము. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.సామాన్య ప్రజలు ఇటువంటి మోసపూరిత మల్టీ లెవల్ మార్కెటింగ్ పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాము. ఇటువంటి పథకాల్లో చేరడం, ఇతరులను చేర్పించడం లేదా వీటి ద్వారా డబ్బు సంపాదించడం చట్టరీత్యా నేరం. బాధితులు ఎవరైనా ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.







# ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్

**హైదరాబాద్ ,క్రైమ్ బ్యూరో, మార్చి 23 (పీపుల్స్ న్యూస్) :** ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గరిష్ఠ సంఖ్యలో రాజీపడదగ్గ కేసులను పరిష్కరించేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. శ్యామ్ కోషికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం డిజిపి హైకోర్టు న్యాయమూర్తి కి పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. తొలుత మార్చి 14న జరగాల్సిన ఈ అదాలత్ 28వ తేదీకి పునఃషెడ్యూల్ అయిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేస్తున్న ఏర్పాట్లను తెలియజేశారు. అదాలత్‌కు 10 రోజుల ముందు నుంచే, అంటే మార్చి 19 నుంచి 27 వరకు ప్రతిరోజూ 'డైలీ సిట్యుయేషన్ రిపోర్ట్ ద్వారా స్టేట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో, సీఐడీ విభాగాలు కేసుల పురోగతిని పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. ఈ నివేదికలో గుర్తించిన రాజీపడదగ్గ కేసులు, జారీ చేసిన నోటీసులు , ప్రీ–లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైన కేసుల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది మార్చి 8న 1,83,182 కేసులు, జూన్ 14న 1,93,439 కేసులు, నవంబర్ 15 , డిసెంబర్ 21న 1,79, 964 కేసులు(స్పెషల్ లోక్ అదాలత్ కలిపి) పరిష్కారమయ్యాయని, ఈసారి ఆ సంఖ్యను మరింత పెంచేలా ప్రణాళికలు రూపొందించామని వివరించారు.ముఖ్యంగా పాత ట్రాఫిక్ చలాన్లు భారీ సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నందున వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామని, రాజీపడదగ్గ కేసులను ముందుగానే గుర్తించి కక్షిదారులకు అవగాహన కల్పిస్తున్నామని డిజిపి తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రాసిక్యూషన్ అధికారుల సమన్వయంతో కేసుల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో శిఖా గోయల్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, అడిషనల్ డిజిపి సిఐడి చారు సిన్హా, ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరుకాపు సంఘం యూత్ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ గా ఎడ్ల విశాల్ పటేల్



**హైదరాబాద్, మార్చి 23:** తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం (పటేల్స్) యూత్ విభాగం గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ గా ఎడ్ల విశాల్ పటేల్ ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు సోమవారం యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రాజ్ కుమార్ నియామకపు పత్రాన్ని అందజేశారు. గ్రేటర్ పరిధిలో మున్నూరుకాపు సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎడ్ల విశాల్ పటేల్ తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్, గ్రేటర్ హైదరాబాద్ ఆధ్యక్షుడు ఆర్.వి.మహేందర్ కుమార్, టి.రాజ్ కుమార్ లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# సికింద్రాబాద్‌లో అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ రాకెట్ గుట్టు రట్టు




**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఈగిల్ టీమ్, ఆర్పీఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ రాకెట్‌ను బట్టబయలు చేశారు. ఒడిశా నుంచి ఢిల్లీకి గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 10.089 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన నిందితులు దీపక్ సాహూ (26), దీపక్ గౌడ (20) ఒడిశా గంజాం జిల్లాకు చెందినవారు. గజపతి అడవుల్లో నుంచి గంజాయిని కొనుగోలు చేసి ఢిల్లీకి తరలించే ప్రయత్నంలో పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 5 లక్షల రూపాయలు.

# భారతీయుల్లో తీవ్రతరం అవుతున్న కిడ్నీ వ్యాధులు.. కారణాలు ఇవే..



ప్రపంచవ్యాప్తంగా మూత్రపిండాల (కిడ్నీ) వ్యాధులతో బాధపడే వారి సంఖ్య వేగంగా పెరుగుతోంది. మన దేశంలో సుమారు 115 నుంచి 138 మిలియన్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అంచనా. చైనా తర్వాత అత్యధిక కేసులు భారత్‌లోనే నమోదవు తున్నాయి. పిలిచే ఈ వ్యాధిలో మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు, ద్రవాలను సరిగా ఫిల్టర్ చేయలేవు. అలాగే ఈ వ్యాధికి ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించవు. రక్త పరీక్షలు, మూత్ర పరీక్షల ద్వారానే దీనిని గుర్తించగలం. అయితే ప్రారంభంలో గుర్తించకపోతే చివరకు డయాలిసిస్ లేదా కిడ్నీ మార్పిడి చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని వైద్యులు హెచ్చరిస ్తున్నారు. సాధారణంగా మూత్రపిండాల వ్యాధులకు ప్రధాన కారణాలు అధిక రక్తపోటు, అధిక రక్త చక్కెర స్థాయిలే. అయితే వైద్య నిపుణులు చెబుతున్న మరో ముఖ్య కారణం సెల్ఫ్ మెడికేషన్ (స్వయంగా మందులు వాడటం). భారతదేశంలో ఆరోగ్యంపై నిర్లక్ష్య ధోరణి ఎక్కువగా ఉందని, చాలామంది తమ ఆరోగ్యంపై సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల స్వయ ంగా మందులు వాడే అలవాటు పెరిగిందని వైద్యులు పేర్కొంటున్నారు.

సెల్ఫ్ మెడికేషన్ అంటే..సెల్ఫ్ మెడికేషన్ అంటే, వైద్యుడి సలహా లేకుండా తాము అనుమానించిన లక్షణాల ఆధారంగా మందులు వాడటం. ఇది కొన్నిసార్లు తాత్కాలిక ఉపశమనాన్ని ఇచ్చినా, దీని వల్ల ఔషధాలకు ప్రతిరోధం, దుష్ప్రభావాలు, మందుల పరస్పర

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**రూ. 2.75 లక్షల విలువైన గంజాయి స్వాధీనం.**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 23 (పీపుల్స్ న్యూస్) :** గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్) అఫ్జల్‌గంజ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో పట్టుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 5.5 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.... భోయిగూడ కు చెందిన గురు పూజారి (26), కైతలాపూర్, బోరబండ కు చెందిన సాను మాఢి (24) నిందితులిద్దరూ ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లాకు చెందిన పొరుగు గ్రామాల నివాసితులు. నిందితుడు సాను మాఢి ప్రస్తుతం హైదరాబాద్‌లోని బోరబండ ప్రాంతంలో నివసిస్తున్నాడు. సుమారు 15 రోజుల క్రితం, నిందితుడు గురు పూజారికి ఫోన్ చేసిన సాను మాఢి, హైదరాబాద్‌లో (ముఖ్యంగా బోరబండ ప్రాంతంలో) గంజాయికి భారీ డిమాండ్ ఉందని వివరించాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో, ఒడిశా నుండి గంజాయిని తీసుకువచ్చి ఇక్కడ విక్రయించాలని ప్లాన్ చేశారు. ఈ క్రమంలో, గురు పూజారి ఒడిశాలోని మల్కన్‌గిరి కొండ ప్రాంతాల్లో గంజాయి సాగు చేసే సంతోష్ అనే వ్యక్తి నుండి 5.5 కిలోల గంజాయిని సేకరించాడు. సాను మాఢి సూచన మేరకు ఆ గంజాయిని తీసుకుని హైదరాబాద్ చేరుకోగా, విశ్వసనీయ సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి నుంచి ఎండు గంజాయి: 5.5 కిలోలు, మొబైల్ ఫోన్లు: 02, మొత్తం సుమారు రూ. 2,75,000 విలువ గల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

# ప్రభుత్వ వివక్షకు నిరసనగా... రేపు జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"



**హైదరాబాద్, మార్చి 23:** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా ఈనెల 25వ తేదీన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్-ఐ అండ్ పీఆర్ ఆఫీస్"కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో జర్నలిస్టులను పూర్తిగా విస్మరించిందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల తీవ్రమైన వివక్ష చూపుతుందని చెప్పడానికి మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెటే నిదర్శనమని అన్నారు. బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేకపోవడం, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇంతవరకు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ వేయలేదని, పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించడం లేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని, జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈనెల 25న తలపెట్టిన "ఛలో హైదరాబాద్-ఐఅండ్ పీఆర్ ఆఫీస్" ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రవ్యాపితంగా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# భగత్ సింగ్ స్ఫూర్తిదాయకాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలి

**– రామడుగు లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యదర్శి**




**మంచిర్యాల :** భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో ని ఆర్.కె 4 గడ్డ నుండి రాజీవ్ చౌక్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి, ఎండి అక్బర్ అలీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు యువ విప్లవకారుడు అమరజీవి సర్దార్ భగత్ సింగ్, భారత స్వాతంత్ర్య పోరాటంలో యువ విప్లవకారుడు సర్దార్ భగత్ సింగ్ వీరోచిత పోరాటాలు నిర్వహించారు, భగత్ సింగ్ పేరు వింటేనే బ్రిటిష్ పాలకూల గుండెల్లో దడ పుట్టించేది, ఆంగ్లేయుల ప్రభుత్వానికి సింహ స్వప్నంగా చారిత్రాత్మకమైన పోరాటాలను ఉద్యమాలను సాధించారు, బ్రిటిష్ ప్రభుత్వం లాహోర్ కుట్ర కేసు విధించి జైల్లో నిర్బంధించారు, 1931 మార్చి 23న నాడు 23 సంవత్సరములు కూడా నిండని కామ్రేడ్ భగత్ సింగ్ ను ఆయన సలహాదారులు రాజ్ గురు, సుఖదేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష విధించింది, ఉరిశిక్ష విధించే ముందు జైలు అధికారులు మీ ఆఖరి కోరిక ఏమి అని భగత్ సింగ్ ను ప్రశ్నించారు, ఆయన మరో మాట మాట్లాడకుండా రష్యా కమ్యూనిస్టు విప్లవ నాయకులు లెనిన్ వ్రాసిన వాట్ ఈజ్ ది డన్ ఏమి చేయాలని పుస్తకాన్ని చదవాలని ఉంది అని జైలు అధికారులను కోరాడు, జైలు అధికారులు అతి కష్టం మీద నేషనల్ లైబ్రరీ (ముంబాయి) నుండి ఆ పుస్తకాన్ని భగత్ సింగ్ కు ఇచ్చారు, రెండు రోజులలో ఆ పుస్తకాన్ని చదివిన తరువాత ఆయన వద్దకు వచ్చి నీకు ఇచ్చిన సమయం అయిపోయినది నీ కోరిక ఏమిటని మళ్లీ ప్రశ్నించారు, అందుకు స్పందించిన భగత్ సింగ్ వతన్ కేలియే సర్ పరిస్థితికి తమన్న ఆబ్ అమార దిల్ మే హై దేశం కోసం నా శిరస్సును ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు, అప్పుడు భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ వారిని జైల్లో ఉరి తీయడానికి తీసుకు వెళ్తుండగా ఇంకిలాబ్ జిందాబాద్ బ్రిటిష్ సామ్రాజ్య వాదులారా మా దేశాన్ని విడిచిపోండి అంటూ నలు దిక్కులు దద్దరిల్లేలాగా నినాదాలిస్తూ ఉరికాంబము ఎక్కారు, ఈ విప్లవ వీరుల మరణం దేశ యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకారమైనది భారత ప్రజల హృదయాలలో నేటికీ భగత్ సింగ్ నిలిచిపోయి ఉన్నారు, మరి ఎవరికి సాటి లేనని భగత్ సింగ్ వర్ధంతి సభ దేశవ్యాప్తంగా జరుగుతున్నది పంజాబ్ రాష్ట్రంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలో 1907లో జన్మించాడు, లాహోర్ జైల్లో 1931 మార్చి 23న ఉరిశిక్ష విధించింది ఉరిశిక్ష విధించిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, ఎగుడ మొండి, కాదండి సాంబయ్య, మామిడి గోపి, పార్టీ ప్రజాసంఘాల నాయకులు, గుమాస మల్లేష్, అన్నం శ్రీనివాస్, మోతుకుల రాజు, మేరుగు రాజేశం, గాండ్ల సంపత్, హరిరామ కృష్ణ, బోయపోతుల కొమురయ్య, మారపెల్లి రవి, మాదాస్ శంకర్, మండల్ శ్రీనివాస్, పోతర్ల రాములు, గుమ్మల శ్రీనివాస్, తొకల రాజన్న, దెవానంద్, చిర్ల ముకుందు, రామడుగు వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్.**








**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 23 (పీపుల్స్ న్యూస్) :** హైదరాబాద్ నగరంలో శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సిద్ధమయ్యాయి. సీతారాం బాగ్ లోని ద్రౌపది గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన అధికారుల సమన్వయ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తో కలిసి నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ పాల్గొన్నారు. శోభాయాత్ర ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలు, బందోబస్తుపై సీపీ దిశానిర్దేశం చేశారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో జరుపుకోవాలని కోరారు. భద్రత కోసం సుమారు 3 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, అడుగడుగునా సీసీ కెమెరాలు, డ్రోన్ల నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరగకుండా క్రైమ్ టీమ్స్, మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతాయని తెలిపారు. గతేడాది వాహనాల బ్రేక్‌డౌన్ వల్ల యాత్ర నెమ్మదించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఈసారి అలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. శోభాయాత్రను మధ్యాహ్నం 1 గంట కల్లా ప్రారంభించాలని, ఇరుకైన మార్గాల్లో పెద్ద వాహనాల వల్ల ఇబ్బంది తలెత్తకుండా ముందస్తుగా ట్రయల్ రన్ నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. శబ్ద కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని, డీజేలకు బదులుగా సాధారణ సౌండ్ సిస్టమ్ వాడాలని, ఇతర వర్గాల మనోభావాలు దెబ్బతినకుండా పాటలు, ప్రసంగాలు ఉండాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు డ్రోన్లు వాడాలనుకుంటే పోలీసుల అనుమతి తప్పనిసరి అని తెలిపారు. ప్రజలు, ఉత్సవ సమితి సభ్యులు పోలీసులకు సహకరించి శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటును ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. శోభాయాత్రలో పాల్గొనే వాహనాల ఎత్తు విషయంలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్ర నిర్వాహకులు భగవంతరావు, గోవింద్ రాఠి, ఆనంద్ సింగ్, కృష్ణ, మాజీ కార్పొరేటర్ శశికళ , లాల్ సింగ్ అందరూ శోభాయాత్ర సందర్భంలో ఎదురయ్యే సమస్యలను ప్రస్తావించగా.. దీనిపై సీపీ స్పందిస్తూ అన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శోభాయాత్ర వెళ్లే రూట్‌ను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో కలిసి సీపీ పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీలు జోయల్ డేవిస్, ఎన్. శ్వేత, జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మంగళవారం,
మార్చి 24, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# క్షయతో మూడు నిముషాలకో ఇద్దరు మృతి

ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయవ్యాధితో మరణిస్తున్నారన్న గణాంకాలు చూస్తే భయమేస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా. రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుంటారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది. భయంకరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్థం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది. క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు. సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలిం చడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి. సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని సంప్రదించకుండా వారి స్వంత చికిత్సను ఆపడానికి ఆకర్షితులవుతారు. ఇది హానికరం మరియు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ క్షయవ్యాధి అభివృద్ధికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. చికిత్స సమయంలో ధూమపానం మరియు మద్యపానం చేయవద్దు. మీరు మందులు తీసుకునేటప్పుడు ధూమపానం చేస్తే, అది మీ చికిత్సను ప్రభావితం చేయవచ్చని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. చికిత్సకు కొన్ని మందులు కాలేయానికి హాని చేస్తాయి. వీటిని తీసుకుంటూ మద్యం సేవించడం వల్ల కాలేయంపై అదనపు భారం పెరుగుతుందని అంటున్నారు. ఏదేమైనా చికిత్స చేయించుకోవడం, వ్యాధిని గుర్తించడం, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడడం వంటి వాటి వల్ల వ్యాధిని అరికట్ట వచ్చని అంటున్నారు. కేంద్రం కూడా క్షయ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.



# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

## యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు

## లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ,మార్చి23:** పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷-లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీలకు ప్రచారం
- దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచిత ప్రసారం




**న్యూఢిల్లీ,మార్చి23:** నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. త్వరలో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఉచిత ప్రసార అవకాశం కల్పించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 39ఏ సెక్షన్ కింద రాజకీయ పార్టీలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఐటీ ఎ÷-లాట్‌ఫాం ద్వారా ఈ డిజిటల్ టైమ్ వోచర్లు జారీ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ బ్రాడ్‌కాస్ట్ విండో అభ్యర్థుల జాబితా విడుదలైన తేదీ నుంచి ప్రారంభమై పోలింగ్‌కు రెండ్రోజుల ముందు వరకూ కొనసాగుతుందని తెలిపింది. రాష్ట్ర/యూటీ స్థాయిలో పారదర్శకంగా డ్రా నిర్వహించడం ద్వారా బ్రాడ్‌కాస్ట్ స్లాట్‌లు నిర్ధారిస్తారు. ప్రతి పార్టీకి దూరదర్శన్, అల్ ఇండియా రేడియాలో 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం కేటాయిస్తారు. గత అసెంబ్లీ సమయంలో పార్టీల పనితీరు ఆధారంగా కూడా అదనపు ప్రసార సమయం కేటాయించే వీలుంటుంది. సాంకేతిక, రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ట్రాన్స్‌క్రిప్టులు, రికార్డింగ్‌లను ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. ఆయా రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను సమష్టిగా వ్యక్తం చేసేందుకు వీలుగా ప్రసార భారతి ప్యానల్ డిస్కషన్లు, డిబేట్లను కూడా నిర్వహిస్తుంది. చిత ప్రసార సమయం కేటాయింపు ద్వారా రాజకీయ పార్టీలు తమ విధానాలను, ప్రచారాన్ని ప్రజల్లోకి సులభంగా తీసుకువెళ్లవచ్చని ఈసీఐ భావిస్తోంది. ఇది ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచి, సమాన అవకాశాలు కల్పించే డిజిటల్ చొరవగా పేర్కొంటోంది. ఇటీవల ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో మే 4న ఫలితాలు వెలువడతాయి.


# గాడిదగుడ్డు ప్రవచనం




మన దేశంలో తరతరాలుగా సమాజంలో ఉన్నతులమనుకొనేవారు ప్రబోధిస్తున్న, ప్రవచిస్తున్న గొప్ప మాటలు విని తరించి, భరించి తన్మయత్వంలో వాస్తవిక జగత్తునే మర్చిపోయాం. పోతున్నాం కూడా. జగత్తు మిధ్య పలాయనం మిధ్య సిద్ధాంతాల పరంపరలో ఇంతకుమించి ఏముంటుంది! ఇప్పటికయినా ఒంటికి, తలకింటికి అర్థం కావాల్సింది ఏమిటంటే, ధర్మ ప్రబోధాల పేరుతో పండిత ఉద్దండులు ఒలకబోస్తున్న అజ్ఞానం అవాంచనీయం ఎంతన్నదే తెలుసుకోవాల్సి ఉంది. ఇంతకంటే కుసంస్కార ప్రవచనం వేరే ఉంటుందా! ”బడిలో పిల్లోడు చదివితే చదువతాడు లేకుంటే పోతాడు! వాడికి మధ్యాహ్న భోజనమేమిటి ఆ భోజనంలో గుడ్డేమిటి! గాడిద గుడ్డు అసహ్యకరంగా! ఆ గుడ్డుకు లెక్కలు.. డొక్కలు, దుస్తులిచ్చి, పుస్తకాలిచ్చి, అన్నంపెట్టి గాడిదగుడ్డూ పెట్టి కూచోపెడితే, వాడిక చదువుతాడా పెళ్లి కొడుకులా కూర్చోపెడతారా అసలు బళ్లో తిండి పెట్టడమేమిటి” ఇది మన వేదాధ్యయన ప్రవచనకారుని తలనిండా నింపుకున్న జ్ఞానం. ఇలాంటివి చెప్పే తరతరాలుగా సమాజంలోని అధిక భాగాన్ని చదువుకు దూరం చేశారు. కడుపునిండా తిండికి దూరం చేశారు. కడుపు నిండా తినగలిగి ఉన్నవారే చదువుకోవడానికి అర్హులని నిర్ణయించేశారు! అంతేకాదు, చదువుకున్నవాడు, తినికూచుని ఇలా మాటలు, బోధలు మాత్రమే చేయాలనీ నియమం చేశారు. ఇది అగ్రవర్ణుల అహంకారపూరిత హూంకారం. ఈ దేశంలో స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా సమాన హక్కులు, సమానత్వం అందరికీ చెందినవిగా ఉండాలనుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చినా, ఇంకా పేదరికం, ఆకలి, అవిద్య, అనారోగ్యం వెంటాడుతూనే ఉంది. రెండు పూటలా తినేందుకు బుక్కెడు అన్నం దొరకని అభాగ్యులు ఇప్పటికీ కోకొల్లలు. ఇక పిల్లల్లో పోషకాహారలోపం, రక్తహీనత, వయసుకు తగిన బరువులేకపోవడం, విటమిన్ లోపాలతో, భావిభారతం కొనసాగుతూనే ఉన్నది. పేదరికంలో ఉన్న ప్రజలు వారి పిల్లలను బడులకు పంపే పరిస్థితిలేదు. దానికి బదులు పనులకు పెట్టడాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది. ఇలాంటి పరిస్థితులను గమనించి మన అత్యున్నత న్యాయస్థానం. ప్రతివారికి ఆహారం హక్కుగా ఉండాలని, పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వాలు అమలుపరచాలని ఆదేశించింది. ఇప్పుడు మన ప్రవచనకారుడు, న్యాయస్థాన తీర్పును అపహాస్యం చేయడం మహానేరం కాదా! పేదవాళ్ల ఆకలిని, పేదరికాన్ని హేళన చేస్తూ వారి హక్కులపై దాడి చేయటం ఈ గరకపాటి వారితోనే మొదలయింది కాదు, పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అనేకమంది చదువుతున్న పండితులు, వారు సోమరిపోతులుగా తయారవుతారని ప్రేలాపించడం చూశాం మనం. బడాబాబులు చేసిన అప్పులను ప్రభుత్వం మాఫీ చేయడాన్ని, కంపెనీలకు సబ్సిడీలు ఇవ్వడాన్ని మాత్రం వీరు ప్రశ్నించరు.

## మఠంపల్లిలో జరగబోయే సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 ఐదవ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

**- నేరేడుచర్ల ఆర్టిఐ మండల అధ్యక్షులు నందిపాటి గురవయ్య.**






**మఠంపల్లి : మార్చి 23 :** సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలంలో మంగళవారం ఉదయం 10 గంటలకు సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 ఐదవ రాష్ట్ర మహాసభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి రాష్ట్రసమాచార కార్యకర్తలు, అధికారులు, సామాజికవేత్తలు, ప్రజాసంఘాల నాయకులు హాజరుకానున్నారు. ఇట్టి కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం దాని విధివిధానాలు, లోకాయుక్త ,మానవ హక్కులు మొదలైన వాటిపై వివరణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మన నేరేడుచర్ల ఆర్టిఐ కార్యకర్తలు - సామాజిక కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నేరేడుచర్ల మండలం సమాచార హక్కు రక్షణ చట్టం -2005 అధ్యక్షులు నందిపాటి గురవయ్య తెలిపారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ లో మరోసారి కనగర్తికి పథకాలు




**ఓదెల : మార్చి 23 :** పెద్దపెల్లి జిల్లా తెలంగాణా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యం లో మార్చి 22 , 23 రోజుల్లో జరిగిన యూత్ అండర్ 17 మెన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో కనగర్తి విద్యార్థులకు పథకాలు
కనగర్తి గ్రామానికి చెందిన వేల్పుల అక్షయ తండ్రి పేరు గట్టయ్య 60-65కేజీ ల విభాగం లో సిల్వర్ మెడల్దొడ్డి కీర్తన తండ్రి పేరు మొండయ్య బ్రాంజ్ మెడల్స్ గెలిచారు.మెడల్స్ గెలిచిన విద్యార్థులను ఎంఈఓ రమేష్, సర్పంచ్ చొప్పరి సంధ్యా రాణి ,ఉప సర్పంచ్ మచ్చ సాయి, రాణి వార్డు సభ్యులు, పాఠశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఓదెల మండలంలోని బిజెపి నాయకుల అరెస్టు



**ఓదెల : మార్చి 23 :** పెద్దపెల్లి జిల్లా ఓలమండలంలోని బీజేపీ చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఓదెల లోని బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన పొత్కపల్లి పోలీసులు. తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు అని మాయమాటలు చెప్పి గద్దెనెక్కినంక ప్రజలను రైతులను యువకులను మహిళలను సబ్బండ వర్గాలను మోసం చేసిన రేవంత్ ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించడం కోసం బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్, మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ కు బయలుదేరి పోతుండగా అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారెంటీ లను వెంటనే అమలు చేయాలని లేనియెడల ప్రభుత్వాన్ని మెడలు వంచి అమలు చేయిస్తామని హెచ్చరించారు.అరెస్టు అయినవారిలో బీజేపీ
జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్, మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్,తీర్థాల కుమారస్వామి, కొంగర అనిల్,దాత రాకేష్ లు ఉన్నారు.

## తండ్రి మందలించాడని విద్యార్థి అదృశ్యం



**హైదరాబాద్: మార్చ్ 23 :** స్కూల్ కు సరిగ్గా వెళ్లడం లేదని తండ్రి మందలించడంతో ఓ విద్యార్థి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగిరాని సంఘటన మల్కాజిగిరి పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ జితేందర్ సింగ్ కథనం ప్రకారం మల్కాజ్‌గిరి ప్రాంతానికి చెందిన తెల్లాపురం లక్ష్మి-రాజు దంపతుల కుమారుడు చెన్నకేశవరెడ్డి స్థానికంగా ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్నాడు. చెన్నకేశవరెడ్డి ఇటీవల కాలంలో పాఠశాలకు సరిగ్గా హాజరు కావడం లేని పాఠశాల నిర్వాహకులు తల్లిదండ్రులకు తెలిపారు. అందుకు ఆగ్రహించిన తండ్రి రాజు చెన్నకేశవరెడ్డిని మందలించాడు. దీంతో మనస్థాపానికి గురైన చెన్నకేశవరెడ్డి దుకాణానికి వెళ్లి వస్తానని చెప్పి ఫిబ్రవరి 20వ తేదీన బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లల్లో గాలించినా ప్రయోజనం లేకపోవడంతో మల్కాజ్‌గిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ జితేందర్ సింగ్ పర్యవేక్షణలో పోలీసు లు గాలింపు చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# లంబాడిగూడ గ్రామపంచాయతీ కార్యాలయం లో వారసంత వేలంపాటవిజయవంతం

**- 2026మార్చి 23న ఉదయం 11గంటలకు ప్రజలు పాల్గొని 3,46,000/-మూడులక్షల, నలబైరువేలు వేలం**
**- పాట పడి దక్కించుకున్న ప్రవీర్ బేపారి**
**- జీపీ కార్యదర్శి, గురుదాస్,,,సర్పంచ్ ధరవత్ కవిత**



**కొమరంభీమ్ ఆసిఫాబాద్ :మార్చి 23,, :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంబెజ్జూర్ మండల ంకేంద్రముపరిధిలోని లంబాడిగూడ గ్రామ వారసంత వేలం పాట2026--2027కు సంబందించిన వేలం పాటగ్ర గామపంచాయతీ కార్యాలయం లో 2026మార్చి 23న ఉదయం 11గంటలకునిర్వహించారు.గ్రామ పంచాయతీ ప్రజలు వేలం పాటలో పాల్గొనగా ప్రవీర్,,బేపారి 3,46,000/-మూడు లక్షల నలుపైరువేలుమాత్రమే )(వారసంత )దక్కించుకున్నారు.ఇట్టి వేలం పాటకు అందరు సకాలంలో విచ్చేసి వేలం పాటలో పాల్గొని విజయవంతం చెశారు.కార్యదర్శి, సర్పంచ్ కవిత ఒక

ప్రకటనలో పేర్కొన్నారు..

# డైరెక్టర్, ప్రొడ్యూసర్ గా ఎదిగిన వేణు ఊడుగులను సన్మానించిన ఉప్పరపల్లి గ్రామస్తులు

**- సినిమా రంగంలో ఇష్టం ఉన్న వారికి నా సహకారం ఎప్పుడూ ఉంటుంది: వేణు ఊడుగుల**



**చెన్నారావుపేట: 23 మార్చి** ఇటీవల కాలంలో రాజు వెడ్స్ రాంబాయి సినిమాను నిర్మించి విజయం సాధించి, తెలంగాణ ఉత్తమ సినిమా గద్దర్ అవార్డ్ సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న సందర్భంగా ఉప్పరపల్లి ప్రజలు, పెద్దలు యువకులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రస్తుత సర్పంచ్ చిలపాక అనిత మొగిలి, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్, ఊడుగుల శ్రీనివాస్ లతో పాటు గ్రామ ప్రజలు బంధువులు పాల్గొని వేణు ఊడుగులను హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లో వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సమన్వయకర్త పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ: గ్రామస్తాయి నుండి కష్టపడి ఈ స్థాయికి ఎదిగిన వేణు ఊడుగుల పలువురికి ఆదర్శం అని, ముఖ్యంగా గ్రామ యువకులను సినీ రంగములో ప్రోత్సహి ంచడం అభినందనీయం అని అన్నారు. ప్రస్తుత సర్పంచ్ చిలపాక అనిత మొగిలి మాట్లాడుతూ: గ్రామానికి సేవ చేయాలనే ఆలోచన వేణుకి రావడం సంతోషం అని, వారి తండ్రి కొమ్మాలు మార్గములో వేణు నడవాలని కోరారు.మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ: ఏప్రిల్ 1 నాడు గ్రామంలో జరిగే రాములవారి కల్యాణానికి వేణు ఊడుగుల రావాలని ఆహ్వానించగా వారు సమ్మతించారు.ముఖ్య అతిథి, సన్మాన గ్రహీత డైరెక్టర్ ప్రొడ్యూసర్ వేణు ఊడుగుల మాట్లాడుతూ: గ్రామానికి నా సహకారం ఎల్లవేళల ఉంటుందని, సినీ రంగంలోకి రావాలనుకునే వారికి నా ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని, గ్రామ ప్రజలతో త్వరలోనే సినిమా తీస్తానని, లంబాడిపల్లె గ్రామమే తనకు ఆదర్శం అని ఆ తరహాలోనే ఉప్పరపల్లికి పేరు తీసుకువస్తానని, టాలెంట్ ఉంటే ఇండస్ట్రీ పెద్దలను గ్రామానికి తీసుకురావచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, ప్రభుత్వ టీచర్ పులి దేవేందర్, ఊడుగుల శ్రీనివాస్, చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, ఎండి.భాషమియా, కుక్కల కుమార్, చించెట్టి క్రాంతి, అందే శంకర్, మేరుగు కుమారస్వామి, ఊడుగుల రిషిత్, అనుమాండ్ల మధు, బొబ్బల సృజన్, ఎండి. హైమద్, గుల్లపెల్లి శ్రీనివాస్, పల్లకొండ రవి, పల్లకొండ ఎల్లస్వామి, శ్రీనివాస్, దామరకొండ రాజు, మధు, ఆరేల్లి తెలిసిందే లక్ష్మణ్, కొన్ రెడ్డి వర్షిత్, రాజ్ కుమార్, పులి రంజిత్, రాజు, ఉడుతల రాజు, మండ సందీప్ లతో పాటు గ్రామ ప్రజలు బంధువులు పాల్గొన్నారు.

# ఆత్రం సమ్మక్క హత్యపై నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించాలి

**- ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిడాం జంగుదేవ్ పటేల్**
**- తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్**
**- ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాడి వెంకటేష్ నేత**
**- సమ్మక్క కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియ**



**ఉమ్మడి ఆదిలాబాద్ :మార్చి 23, :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఉట్నూర్ లో తెలంగాణ సామాజికవిద్యార్థి సంఘ నాయకులు సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెంచికల్ పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన అమాయక ఆదివాసీ యువతి ఆత్రం సమ్మక్క ను ప్రేమ పేరుతో మోసం చేసి దారుణంగా హత్య చేసిన ఘటనను విద్యార్థి సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటన కేవలం ఒక యువతి ప్రాణాన్ని తీసుకున్న ఘటన మాత్రమే కాకుండా ఆదివాసీ సమాజ గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని అవమానించిన సంఘటనగా వారు పేర్కొన్నారు.ఉట్నూర్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిడాం జంగుదేవ్ మరియు తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాడి వెంకటేష్ నేత మాట్లాడుతూ, ప్రేమ అనే పవిత్రమైన భావాన్ని ఆయుధంగా ఉపయోగించి అమాయకమైన ఆదివాసీ యువతుల జీవితాలను నాశనం చేయడం సమాజానికి అత్యంత ప్రమాదకరమైన ధోరణి అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీ సమాజంలో మహిళలకు అత్యంత గౌరవం ఇవ్వబడుతుందని, అలాంటి మహిళలపై ప్రేమ పేరుతో మోసం చేసి వారి జీవితాలతో ఆటలాడటం, చివరకు ప్రాణాలు తీసే స్థాయికి వెళ్లడం సమాజానికి సిగ్గుచేటు అని అన్నారు. ఈ ఘటన ప్రతి ఒక్కరినీ కలచివేయాల్సిన సంఘటనగా వారు పేర్కొన్నారు.ఈ కేసును ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం (ఎస్సి/ఎస్టీ ప్రెవేన్షన్ అఫ్ అట్రోసిటీస్ యాక్ట్ , 1989) ప్రకారం నమోదు చేసి ప్రధాన నిందితుడు కెల్కారి జలపతి మరియు అతనికి సహకరించిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి నిందితులకు అత్యంత కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని,బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తక్షణమే న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. సమ్మక్క కుటుంబానికి కనీసం ?25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, జీవనోపాధి కోసం భూమి మంజూరు చేయాలని, అదేవిధంగా బాధిత కుటుంబానికి పూర్తి భద్రత కల్పించి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు గట్టి హెచ్చరిక జారీ చేశారు.ఆదివాసీ మహిళలను ప్రేమ పేరుతో మోసం చేసి వారి జీవితాలతో ఆటలాడే వారిని ఇకపై అసలు సహించబోమని స్పష్టం చేశారు. అమాయకమైన ఆదివాసీ యువతులను సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ నెంబర్లు లేదా తప్పుడు హామీలతో ట్రాప్ చేయడానికి ప్రయత్నించే వారు ఎవరైనా ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.
“ఆదివాసీ మహిళల గౌరవం మా సమాజానికి అత్యంత విలువైనది. మా మహిళల జోలికి వచ్చి వారి జీవితాలను నాశనం చేయాలని ప్రయత్నించే వారు ఎవరైనా ఉంటే వారిని చట్టపరంగా కూడా, సామాజికంగా కూడా తీవ్రంగా ఎదుర్కొంటాము” అని వారు స్పష్టం చేశారు.
అదే సమయంలో ఆదివాసీ మహిళలకు, యువతకు వారు బాధ్యతాయుతమైన పిలుపునిచ్చారు. సోషల్ మీడియా లేదా ఫోన్ నెంబర్ల ద్వారా తప్పుడు మాటలు చెప్పి “పెళ్లి చేసుకుంటాం” అంటూ మోసం చేయడానికి ప్రయత్నించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదని సూచించారు.
ఎవరైనా ఇలాంటి విధంగా మిమ్మల్ని వేధించినా, మోసం చేయడానికి ప్రయత్నించినా లేదా మీకు ప్రాణభయం ఉన్నట్లు అనిపించినా వెంటనే పోలీసులను లేదా షీ టీమ్ పోలీసులను సంప్రదించాలని, అలాగే సమస్యలను విద్యార్థి సంఘ నాయకుల దృష్టికి కూడా తీసుకురావాలని కోరారు.
ఏ సమస్య వచ్చినా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, సమాజ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, పోలీసుల సహాయం తీసుకుంటే తప్పకుండా న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఆదివాసీ సమాజంలో మహిళల గౌరవం, భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇకనైనా ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ వివిధ సంఘాల నాయకులు తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ మహిళల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా కఠిన చట్టాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థి నాయకులు మాడవి నితీన్, కత్లె కుమార్, చిక్రం హనుమంతరావు, మెస్రం హిరమన్,ఆత్రం శివ, జాటోత్ పవన్, చవాన్ విక్రమ్, ఉర్వేత రమేష్,
తదితరులు పాల్గొన్నారని తెలం గాణ సామజిక సంఘం నాయకులు
ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# నర్సంపేట అమరవీరుల స్థూపం వద్ద భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతిని వేడుకలు

**–భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు యువతకు సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్య స్ఫూర్తిగా నిలవాలి:ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం...**





నర్సంపేట: 23 మార్చి వరంగల్ జిల్లా, నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద సోమవారం ఆల్ ఇండియా స్టూడెంట్స్ మరియు యూత్ ఆర్గనైజే షన్ పిలుపులో భాగంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సభ్యులు కామ్రేడ్ ఈర్ల అనిల్ అధ్యక్షతన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ: భారతదేశాన్ని 200 సంవత్సరాల పాటు బ్రిటిష్ సామ్రాజ్యవాదం పరిపాలించింది. దేశంలోని సమస్త సంపాదనను దోచుకెళ్ళింది. భారత ప్రజల రక్త మాంసాలను పీల్చి పిప్పిచేస్తూ, అమానుషమైన నిర్బంధ కాండను ప్రయోగి ంచింది. తాము చెప్పిన పంట పండించలేదని వేలాది మంది రైతులను ఉరితీసింది. తాము తయారుచేసిన బట్టలకు, వ్యాపార నిమిత్తం వేలాదిమంది చేనేత కార్మికుల బ్రొటనవేళ్ళను తెగ్గొట్టింది. బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా రైతాంగం, కార్మికులు, ఆదివాసులు, విద్యార్థి యువజనులు మహిళలు మాత్రమే పోరాటాలను సాగించారు. వారిలో అగ్రగన్యుడైన భగత్ సింగ్ అతని సహచరులైన రాజ్గురు సుఖదేవులను మార్చి 23–1931న ఉరిశిక్ష పేరుతో బ్రిటిష్ సామ్రాజ్యవాదం హతమార్చింది. నాటినుండి భగత్ సింగ్ యువతకు సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్య స్ఫూర్తిగా నిలుస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల ప్రశాంత్, మహేందర్, ఉంగ్రాతి నరేష్, రాకేష్, కళ్లెపు శ్రీకాంత్, కళ్లెపు ప్రణీత్, బానోత్ శేఖర్, శంకర్, కడారి సురేష్, మధు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సాలూరు టౌన్ లో వేడెక్కిన రాజకీయ - మంత్రి సంధ్యారాణిపై మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ఘాటు విమర్శలు

పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మార్చి 23, పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు నియో జకవర్గంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలపై ఆమె తీరును రాజన్నదొర తప్పుబట్టారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని తమ ఖాతాలో వేసుకోవాలని చూడటం సరికాదని, కొత్తగా నియోజకవర్గానికి మంత్రి చేసింది ఏమీ లేదని విమర్శించారు. అభివృద్ధి పనుల వద్ద ఫోటోలు దిగడంపైనే మంత్రి శ్రద్ధ చూపిస్తున్నారని, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ఆమె విఫలమయ్యారని ఆరోపించారు. సాలూరు నియోజకవర్గ ప్రజల అవసరాలను పట్టించుకోకుండా, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే మంత్రి పని చేస్తున్నారని మండిపడ్డారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ మంత్రికి సవాల్ విసిరారు. అధికారంలో ఉండి కూడా ప్రజలకు ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాజన్నదొరతో



పాటు పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయ సాధనకై కృషి చేయాలని పిలుపు! సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

**– ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి**

పార్వతీపురం మండలం జిల్లా సాలూరు మార్చి 23 స్వాతంత్ర సమరయోధుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి సభలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు, భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పార్వతీపురం మెయిన్



రోడ్డులో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గొర్లి వెంకటరమణ, వై మన్మధరావు, బి వి రమణ, బి సూరిబాబు,డి వై ఎఫ్ ఐ నాయకులు పి రాజశేఖర్, ఎం వెంకటరమణ, సంచాన మోహనరావు, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు పి సన్యాసిరావు, ఎస్ ఉమామహేశ్వరరావు, సిరియాల శ్రీనివాస్,
రాజాన రాజశేఖర్ తదితరులు
పాల్గొని ప్రసంగించారు.

# ఆదివాసీ యువతీ ఆత్రం సమ్మక్క కులోన్మాదహత్యపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని

**– భాదితురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా**
**– జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ కు వినతి పత్రం అందజేత, ప్రజాసంఘాలుఆధ్వర్యంలో**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ :మార్చి 23, :కొమరం బీమ్ ఆసిఫాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా.నిర్వహించారు.ఆదివాసీ హక్కుల సంఘా లు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం కొండపెల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువతీ ఆత్రం సమ్మక్క కులోన్మాదహత్యపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పర చాలని ,భాదితురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని ఐక్య సంఘాల నాయకులు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహి చారు.దర్నాలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇటీవల కాలంలో ఆదివాసీ మహిళలపై కులోన్మాద దాడులు, హత్యలు, అత్యాచారాలు, అక్రమ రవాణా నేరాలు జరుగుతున్నాయి.ఈ దాడుల నేపథ్యంలో ఆదివాసీ సమాజం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది.జిల్లాలో ఆదివాసులకు రక్షణ కరువైంది. 2026 మార్చి 14న కెల్కారి జలపతి అనే ఆదివాసేతరుడు పెంచికల్ పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువతీ ఆత్రం సమ్మక్క ను ప్రేమ పేరుతో మోసగించి పెళ్ళిచెసుకోవాలని, అడిగినందుకు గర్భవతి అయిన ఆత్రం సమ్మక్కను అత్యంత పాశవికంగా హత్య చేశాడు.కెల్కారి జలపతి, అతనికి సహకరించిన కుటుంబ సభ్యులు,వ్యక్తులపై యస్సీ యస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని,ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సత్వరం దర్యాప్తు చేపట్టాలని ఆదివాసీ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.ఈ ధర్నా కార్యక్రమంలో ఆత్రం సమ్మక్క కుటుంబ సభ్యులు మరియు తుడుందెబ్బ నాయకులు బుర్స పోచయ్య, గోండ్వానా కోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోయం చిన్నయ్య,తలండి మధుకర్,కొలావార్ సేవా సంఘం అధ్యక్షుడు పిట్టల రామస్వామి, తెలంగాణ జన సమితి మంచిర్యాల జిల్లా నాయకులు నీరటి రాజన్న,ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్ కెవిపిఏ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు త్రివేణి టి ఏ జి ఎస్ జిల్లా అధ్యక్షురాలు కొరంగ మాల శ్రీ సిఐటియు జిల్లా కార్యదర్శి జే రాజేందర్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణమాచారి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్ టి ఏ జి యస్ ఉపాధ్యక్షులు నైతం రాజు,పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఆత్రం లాలయ్య,ఆయా మండలాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దర్నా అనంతరం డిమాండ్ల పత్రాన్ని జిల్లా కలెక్టర్ కుఅందజేశారు.డిమాండ్లు:లిఆత్రం సమ్మక్క కులోన్మాదహత్య కేసు దర్యాప్తుకై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు కఠినంగా శిక్షించాలి.లినిందితుడు కెల్కారి జలపతి మరియు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను తక్షణం అరెస్టు చేసి విచారించాలి.బాధిత కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా,



కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.ఐదు ఎకరాల భూమి తక్షణం మంజూరు చేయాలి.ఆదివాసీ మహిళల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయాలి.ఆదివాసీల అక్రమ రవాణా, హత్యలు, అత్యాచారాలు, దాడులు ఆపాలి.షడ్యూల్ ఐదు చట్టాలైన పెసా,1/70,అటవి హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని గొండ్వాన్ కోయ సంఘం ప్రధాన కార్యదర్శి తలండి మధు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# బాధితులకు 1 లక్ష 20 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**–చెక్కులు పంపిణీ చేసిన మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, గ్రామ సర్పంచ్ లావుద్యా తిరుపతి**



చెన్నారావుపేట: 23 మార్చి : వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, కాల్ నాయక్ తండలో బాధితులకు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ సర్పంచ్ లావుద్యా తిరుపతి ఆధ్వర్యంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందడానికి ఇబ్బందులకు గురి అవుతున్న బాధితులకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని వారు అన్నారు. తండాకు చెందిన బానోత్ రాములు, భూక్య శ్రీను, గుగులోత్ పల్లవి, గుగులోత్ శ్రీను లకు సుమారు 1 లక్ష 20 వేల రూపాయల చెక్కులని పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ గోవింద్ నాయక్, వార్డు సభ్యులు రవి, శ్రీను, గ్రామస్తులు రమేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట డివిజన్ ఏబీఎన్ రిపోర్టర్ ను పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట: 23 మార్చి నర్సంపేట డివిజన్ ఏబీఎన్ రిపోర్టర్ బూర వేణు పెద్ద కుమార్తె బూర భువన అనారోగ్యంతో మృతి చెందారు.వారి భౌతిక కాయానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాలవేసి నివాళు లర్పించారు.వారి ఆత్మకి శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏబీఎన్ జిల్లా స్టాఫర్ దొంతు నవీన్ గౌడ్, మోకుదెబ్బ జిల్లా సలహాదారులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్, మోకుదెబ్బ జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నర్సంపేట మండలం అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, మచ్చిక నర్సయ్య గౌడ్, తోటకూరి సదానందం గౌడ్, బూర అనిల్ గౌడ్, గోపగాని శోభన్ గౌడ్, గోడిశాల కిరణ్ గౌడ్, బూర సుధాకర్ గౌడ్, బూర కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట మండల కేంద్రంలో 10 గ్రామాల వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**– ఈ శిక్షణ తరగతులను ప్రారంభించిన ఇంచార్జ్ ఎంపీడీవో ఆయోషా పర్వీన్**



చెన్నారావుపేట: 23 మార్చి వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో మండలంలోని 10 గ్రామాల వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు నిర్వహించే శిక్షణ తరగతులను సోమవారం ఇంచార్జ్ ఎంపీడీవో ఆయోషా పర్వీన్ ప్రారంభించారు. ఈ రెండో విడత శిక్షణ కార్యక్రమంలో మండలంలోని అక్కల్ చెడ, అమీనాబాద్, బాపునగర్, బోడ మాణిక్యం తండా, జల్లి, కంది గడ్డ తండా, లింగగిరి, శంకరం తండా, తోపనగడ్డ తండా, ఎల్లయ్యగూడెం గ్రామాల వార్డు సభ్యులకు పాల్గొన్నారు. ఈ ఐదు రోజుల శిక్షణ తరగతుల్లో వాటి సభ్యులకు పంచాయతీరాజ్ చట్టం 2018పై అవగాహన కల్పించడంతో పాటు ప్రజా ప్రతినిధులుగా వారి విధులు మరియు బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించడానికి ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ శిక్షణ తరగతుల ద్వారా వార్డు సభ్యులకు గ్రామ అభివృద్ధిలో పాలకవర్గ సభ్యుల సంపూర్ణ భాగస్వామ్యం సాధ్య మవుతుందని మాస్టర్ ట్రైనర్లు గుడిశాల వికాస్ గౌడ్, బాదావత్ నిట్టు,
ఎండి హుస్సేన్, సుధాకర్ తెలిపారు.

# మన్యం పార్వతీపురం జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడిగా బిసాపు బాలకృష్ణ



పార్వతిపురం మన్యం జిల్లా సాలూరు మార్చి 23 పార్వతీపురం మన్యం జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడిగా బీసాపు బాలకృష్ణను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు చింకా నారాయణ ఉత్తర్వులు విడుదల చేశారు. మార్చి 15 ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర యాదవ సంఘం ఆధ్వర్యంలో మన్యం పార్వతిపురం జిల్లా సాలూరు టౌన్ కి చెందిన బి. బాలకృష్ణ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న యాదవుల సంక్షేమానికి అంతఃకరణ శుద్ధితో అలుపెరుగని కృషి చేస్తానని, ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. మన్యం జిల్లా యాదవుల తరఫున రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

మంగళవారం,
మార్చి 24, 2026



# 20 మంది కోర్ టీమ్‌తో టీమిండియా సిద్ధం

క్రికెట్ ప్రపంచంలో అతిపెద్ద సమరం వన్డే వరల్డ్ కప్ 2027కు ఇంకా సమయం ఉన్నప్పటికీ, టీమిండియా సెలెక్టర్లు అప్పుడే తమ మాస్టర్ ప్లాన్‌ను రెడీ చేసేశారు. ఒకవైపు ఆటగాళ్లందరూ ఐపీఎల్ 2026 హడావుడిలో ఉంటే, మరోవైపు బీసీసీఐ సెలెక్షన్ కమిటీ మాత్రం మిషన్ 2027 కోసం 20 మంది కోర్ టీమ్ (ప్రధాన ఆటగాళ్లు)ను దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీ కోసం సెలెక్టర్లు వేస్తున్న వ్యూహాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. సౌతాఫ్రికా, జింబాబ్వేలోని పిచ్‌లు ఫాస్ట్ బౌలర్లకు స్వర్గధామం. బంతి బాగా బౌన్స్ అవ్వడమే కాకుండా వేగానికి సహకరిస్తాయి. అందుకే సెలెక్టర్లు ఆరుగురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్లను తమ 20 మంది జాబితాలో చేర్చారు. జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణలతో పాటు యంగ్ సెన్సేషన్ హర్షిత్ రాణా కూడా ఈ రేసులో ఉన్నారు. అయితే, గత వరల్డ్ కప్‌లో వికెట్ల వేట సాగించిన మొహమ్మద్ షమీ పేరు ఈ లిస్టులో లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫిట్‌నెస్, వయస్సు రీత్యా షమీని పక్కన పెట్టి యువతరం వైపు మొగ్గు చూపాలని సెలెక్టర్లు భావిస్తున్నట్లు సమాచారం. చాలా కాలంగా అభిమానుల మనసులో మెదులుతున్న ప్రశ్న.. 2027 వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఉంటారా అని. తాజా సమాచారం ప్రకారం, సెలెక్టర్లు సిద్ధం చేసిన 20 మంది జాబితాలో ఈ ఇద్దరు దిగ్గజాల పేర్లు కూడా ఉన్నాయి. జట్టుకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ, రోహిత్, కోహ్లీ అనుభవం జట్టుకు అవసరమని సెలెక్టర్లు భావిస్తున్నారు. యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, ఇషాన్ కిషన్ వంటి యువ ఆటగాళ్లకు వీరిద్దరి మార్గదర్శకత్వం తోడైతే కప్పు గెలవడం సులువని బోర్డు యోచిస్తోంది. తాము అనుకున్న 20 మంది ఆటగాళ్ల ఫిట్‌నెస్, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్, ప్రస్తుత ఫామ్‌ను నిశితంగా గమని స్తారు. ఐపీఎల్ ముగిసిన తర్వాత ఈ 20 మంది నుం చి తుది 15 మందిని వరల్డ్ కప్ స్క్వాడ్ కోసం ఎంపిక చేయనున్నారు. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.




# ఐపీఎల్ కోసం వెళ్తే కఠిన చర్యలు: విదేశీ ఆటగాళ్లకు పీసీబీ ఛైర్మన్ వార్నింగ్



చివరి నిమిషంలో పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్–ఎల్) నుంచి తప్పుకునే విదేశీ ఆటగాళ్లను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ మోహ్‌సిన్ నఖ్వీ హెచ్చరించాడు. ఐపీఎల్ 2026 సీజన్ కోసం పీఎస్ఎల్ నుంచి తప్పుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాడు. వరుసగా రెండో ఏడాది కూడా పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్ఎల్), ఐపీఎల్‌లు ఒకే సమయంలో జరగనున్నాయి. దాంతో చాలా మంది విదేశీ ఆటగాళ్లు పీఎస్ఎల్‌ను వదిలేసి ఐపీఎల్ ఆడేందుకు మొగ్గు చూపుతున్నారు. జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరాబాని, శ్రీలంక స్టార్ ఆల్‌రౌండర్ డసన్ షనక, ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్ కరణ్ పీఎస్ఎల్‌ను వీడి ఐపీఎల్ ఆడేందుకు సిద్ధమయ్యారు. చివరి నిమిషంలో ఈ ఆటగాళ్లు పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫ్రాంచైజీలతో తమ ఒప్పందాలను రద్దు చేసుకున్నారు. ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టుతో బ్లెస్సింగ్ ముజారాబానీ, లాహోర్ ఖలందర్స్ జట్టుతో డసన్ షనక తమ కాంట్రాక్టులను వదులుకున్నారు. ఈ వ్యవహారంపై స్పందించిన మోహ్‌సిన్ నఖ్వీ విదేశీ ఆటగాళ్లపై విమర్శలు గుప్పించాడు. 'మేం రూల్స్ ప్రకారం ఆటగాళ్లపై చర్యలు తీసుకుంటాం. గతేడాది పెషావర్ జల్మీకి ఆడిన కార్బిన్ బోష్.. ఆఖరి నిమిషంలో జట్టును వీడి ముంబై ఇండియన్స్‌లో చేరాడు. దాంతో పీఎస్ఎల్ ఆడకుండా అతనిపై ఏడాది పాటు నిషేధం విధించారు. ఈ సారి కూడా అదే విధమైన కఠిన చర్యలు తీసుకుంటాం.

# ప్రాక్టీస్ మ్యాచ్‌లో దుమ్మురేపిన కోహ్లీ

ఐపీఎల్ 2026 సీజన్ కోసం డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సిద్ధమవుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడమే లక్ష్యంగా సన్నదమవుతోంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ప్రాక్టీస్ క్యాంప్‌లో ముమ్మరంగా సాధన చేస్తోంది. మరో 5 రోజుల్లో ఈ క్యాష్ రిచ్ లీగ్ తెరలేవనుండటంతో అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకోంటుంది. ఈ సన్నాహకాల్లో భాగంగా ఆదివారం ఇంట్రా స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్ ఆడింది. జట్టులోని ఆటగాళ్లంతా రెండు జట్లుగా విడిపోయారు. ఒక జట్టుకు కృనాల్ పాండ్యా సారథ్యం వహించగా.. మరో జట్టును వెకంటేష్ అయ్యర్ నడిపించాడు. ఈ సన్నాహక మ్యాచ్‌లో జితేశ్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. 37 బంతుల్లోనే 81 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. గత సీజన్ తరహాలోనే ఈ సీజన్‌లోనూ ఆర్‌సీబీ ఫినిషర్‌గా సత్తా చాటేందుకు రెడీ అయ్యాడు. అతని తర్వాత ఆస్ట్రేలియా ఆటగాడు టీమ్ డేవిడ్ 14 బంతుల్లో 36 పరుగులు చేశాడు. రూ.7 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకటేష్ అయ్యర్ 16 బంతుల్లో 30 పరుగులు చేశాడు.ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆర్‌సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 12 బంతుల్లో 3 సిక్స్‌లతో 29 పరుగులు చేశాడు. తక్కువ పరుగులే చేసినా.. దూకుడుగా ఆడాడు. వెంకటేశ్ అయ్యర్‌ను మిడిలార్డర్‌లో ఆడించాలనే యోచనలో ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌కు సంబంధించిన ఒక వీడియోను ఆర్‌సీబీ ఫ్రాంచైజీ సోమవారం సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ వీడియోలో కృనాల్ పాండ్యా మాట్లాడుతూ.. 'ఇది ఒక గొప్ప



ప్రాక్టీస్ మ్యాచ్. భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, మంగేష్ యాదవ్ బౌలింగ్‌లో బాగా రాణించాడు. జితేష్ శర్మ, టీమ్ డేవిడ్, వెంకటేష్ అయ్యర్, విరాట్ కోహ్లీ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు'అని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ తమ తొలి టైటిల్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ జోరును తాజా సీజన్‌లోనూ కొనసాగించి టైటిల్ నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉంది. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లోనే ఆర్‌సీబీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఫస్టాఫ్ షెడ్యూల్‌లో ఆర్‌సీబీ.. చిన్నస్వామి స్టేడియంలో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. గౌహతిలో రాజస్థాన్ రాయల్స్, ముంబైలో ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది.

# ఐసీసీ అవార్డుల్లో భారత్, పాక్ జోరు..

**• ఫర్హాన్, అరుంధతి రెడ్డిలదే హవా**

అంతర్జాతీయ క్రికెట్ మండలి ఫిబ్రవరి 2026 నెలకు సంబంధించి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డులను ప్రకటించింది. ఈసారి భారత్, పాకిస్థాన్ ఆటగాళ్లు చెరో అవార్డును దక్కించుకోవడం విశేషం. పురుషుల విభాగంలో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్, మహిళల విభాగంలో భారత పేసర్ అరుంధతి రెడ్డి ఈ ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలే ముగిసిన టీ20 వరల్డ్ కప్ 2026లో అద్భుత ప్రదర్శన చేసినందుకు ఫర్హాన్ కు ఈ గౌరవం దక్కింది. పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ టీ20 వరల్డ్ కప్ 2026లో మునుపెన్నడూ లేని విధంగా చెలరేగిపోయాడు. పాకిస్థాన్ జట్టు సూపర్–8 దశలోనే నిష్క్రమించినప్పటికీ, ఫర్హాన్ వ్యక్తిగత ప్రదర్శన మాత్రం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. కేవలం 6 ఇన్నింగ్స్‌ల్లోనే 76.6 సగటుతో 383 పరుగులు రాబట్టాడు. ఇందులో రెండు అద్భుతమైన సెంచరీలు ఉండటం గమనార్హం. 160కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన అతడు, టోర్నీలో ఏకంగా 18 సిక్సర్లు, 37 ఫోర్లతో స్టేడియాలను హోరెత్తించాడు. ఈ నిలకడైన ప్రదర్శనే అతడిని ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా నిలబెట్టింది. మహిళల క్రికెట్‌లో భారత పేసర్ అరుంధతి రెడ్డి ఫిబ్రవరి నెలలో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా జరిగిన టీ20 సిరీస్‌లో అరుంధతి తన స్వింగ్ బౌలింగ్‌తో కంగారూ బ్యాటర్లను కట్టడి చేసింది. మూడు మ్యాచ్‌ల్లోనే ఏకంగా 8 వికెట్లు పడగొట్టి సిరీస్ విజయానికి కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా సిడ్నీలో జరిగిన మ్యాచ్‌లో కేవలం 22 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీసి కెరీర్ బెస్ట్ ప్రదర్శన ఇచ్చింది. కాన్బెర్రా, అడిలైడ్ మ్యాచ్‌ల్లో కూడా చెరో రెండు వికెట్లు తీసి తన సత్తా చాటింది. అందుకే ఐసీసీ ఆమెను ఫిబ్రవరి నెలకు గాను ఉత్తమ మహిళా క్రికెటర్‌గా ఎంపిక చేసింది. ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుల చరిత్రను చూస్తే టీమిండియా ఆటగాళ్లదే పైచేయిగా ఉంది. యువ సంచలనం శుభ్‌మన్ గిల్ ఇప్పటివరకు అత్యధికంగా నాలుగు సార్లు (జనవరి 2023, సెప్టెంబర్ 2023, ఫిబ్రవరి 2025, జూలై 2025) ఈ అవార్డును గెలుచుకుని రికార్డు సృష్టించాడు. జస్ప్రీత్ బుమ్రా, శ్రేయస్ అయ్యర్ కూడా రెండేసి సార్లు ఈ ఘనత సాధించారు. ఇక పాకిస్థాన్ నుంచి బాబర్ ఆజం మూడు సార్లు ఈ అవార్డు దక్కించుకోగా, ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్, లంక ప్లేయర్ కామిందు మెండిస్ రెండేసి సార్లు విజేతలుగా నిలిచారు. తాజాగా అరుంధతి రెడ్డి ఈ జాబితాలో చేరడం భారత మహిళల క్రికెట్‌కు శుభపరిణామం.




# హనుమాన్ చాలీసానే వింటాను

## ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య

ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య క్రీడా వర్గాల్లో ఎప్పుడూ హాట్‌టాపిక్‌గా నిలుస్తుంటాడు. రీసెంట్‌గా అత్యంత ఖరీదైన ఫెరారీ 12 సిలిండ్రి కారును కొనుగోలు చేశాడు. దీని ఖరీదు రూ.8 కోట్లకు పైమాటే. ఈ లగ్జరీ కారులో పాండ్య రీసెంట్‌గా తన గర్ల్‌ఫ్రెండ్‌తో కలిసి చక్కర్లు కొట్టిన వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో అతడి లగ్జరీ లైఫ్ గురించి మరోసారి నెట్టింట చర్చ మొదలైంది. ఈ క్రమంలో హార్దిక్ తాజాగా చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం హార్దిక్ ఐపీఎల్ ప్రిపరేషన్స్‌లో బిజీగా ఉన్నాడు. తాజాగా జట్టు బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్‌తో ముంబయిలో ఓ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఇందులో అతడు మాట్లాడుతూ, హనుమాన్ చాలీసా ఇచ్చినంత పాజిటివ్ ఎనర్జీ ఏ పాట కూడా ఇవ్వలేదని పేర్కొన్నాడు. తాను ఫెరారీ కారులో వెళ్తున్నప్పటికీ జర్నీ చేసేటప్పుడు 'హనుమాన్ చాలీసా'నే వింటానని తెలిపాడు. 'నాకు ఫెరారీ కారు ఉంది. అది ఎంత లగ్జరీ అయినప్పటికీ అందులో వెళ్తుంటే నేను హనుమాన్ చాలీసానే వింటాను. ఏ పాట కూడా



హనుమాన్ చాలీసా ఇచ్చినంత పాజిటివ్ ఎనర్జీ ఇవ్వలేదు. దీనిని అందరూ అంగీకరించాల్సిందే!' అని హార్దిక్ చెప్పాడు.అయితే అత్యంత ఖరీదైన వాచీలు ధరించడం నుంచి లగ్జరీ కార్లలో తిరగడం దాకా హార్దిక్ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటాడు. ఇటీవల భారత్ టీ20 వరల్డ్‌కప్ నెగ్గిన సందర్భంలో మైదానంలో తన గర్ల్‌ఫ్రెండ్ మహీకా శర్మతో హార్దిక్ చేసుకున్న సంబరాలు కాంట్రవర్సీ అయ్యాయి. మరో 5 రోజుల్లో లీగ్ ప్రారంభం ఉండగా, ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ విషయంలో మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పాండ్య తనకు తానుగా కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని అన్నాడు. అలాగే ఇటీవల భారత్‌కు వరల్డ్‌కప్ సాధించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు మేనేజ్‌మెంట్ జట్టు పగ్గాలు అప్పగించాలని తన యూట్యూబ్ ఛానల్‌లో విశ్లేషిస్తూ పేర్కొన్నాడు.

# న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన సౌతాఫ్రికా..

**• ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమం**




వెల్లింగ్టన్ వేదికగా జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు 19 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–2తో సమం చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఆఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ 18.5 ఓవర్లలో 145 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా బ్యాటర్ కానర్ ఎస్టర్ హ్యూజెన్ 36 బంతుల్లో 57 పరుగులతో మెరుపు హాఫ్ సెంచరీ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కివీస్ ఓపెనర్ టిమ్ రాబిన్సన్ 32 పరుగులతో శుభారంభం ఇచ్చినప్పటికీ, మిడిల్ ఆర్డర్ విఫలం కావడంతో ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. ఈ విజయంతో సౌతాఫ్రికా ఆటగాళ్లలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా స్పిన్నర్లు కేశవ్ మహారాజ్, ప్రినిలన్ సుబ్రాయన్ అద్భుతంగా బౌలింగ్ చేసి న్యూజిలాండ్ బ్యాటర్లను కట్టడి చేశారు. అరంగేట్రం చేసిన సుబ్రాయన్ 13 పరుగులకే 2 వికెట్లు తీసి కివీస్ పతనాన్ని శాసించాడు. అలాగే కెప్టెన్ కేశవ్ మహారాజ్ 22 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టి తన అనుభవాన్ని చాటుకున్నాడు.

## మే1న రిలీజ్ కానున్న గాయపడ్డ సింహం

టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'గాయపడ్డ సింహం మూవీ కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. డైరెక్టర్ పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరిస్తున్నాడు. రీసెంట్‌గా ఈ సినిమాకు సంబంధించి టీజర్, ట్రైలర్ కలయికతో 'ట్రైజర్'ను తాజాగా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. ట్రైజర్ సైటైరికల్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ ఎలిమెంట్స్ తో కలయికతో ఫన్‌గా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసు కునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుందని ట్రైజర్‌తో హింట్ ఇచ్చాడు. ఆ యువకుడు వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్టేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ హింట్ ఇచ్చేస్తుంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి.

ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుద తేదీపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ మూవీ మే 1న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది రిలీజైన మరుసటి రోజే అన్నమాట. దిల్ రాజు ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో పంపిణీ చేస్తున్నారు. ఈ మూవీలో విష్ణు ఓయ్, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సప్తస్వ మీడియా వర్క్స్, ఖక్షు స్టోరీస్, జీస్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ్ చక్రవర్తి మంథిన, భాను కిరణ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేశ్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.






## పవన్ డబుల్ ధమాకా..

### ఒకవైపు పొలిటికల్ థ్రిల్లర్.. మరోవైపు కమర్షియల్ ఎంటర్‌టైనర్!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంతో విజయాన్ని అందుకుని మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మాస్ ఎంటర్‌టైనర్ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తుండటంతో పవన్ తన తదుపరి చిత్రాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ఆయన 33వ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో జోరుగా చక్కర్లు కొడుతోంది. విభిన్నమైన చిత్రాల దర్శకుడు దేవా కట్టాతో పవన్ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తోంది.'ప్రస్థానం', 'ఆటో నగర్ సూర్య', 'రిపబ్లిక్' వంటి సీరియస్, వాస్తవిక కథాంశాలతో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న దేవా కట్టా, ఈసారి పవన్ కోసం ఒక పవర్‌ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ రాజకీయ సిద్ధాంతాలు, ఆయన ఆలోచనా విధానానికి అద్దం పట్టేలా ఈ సినిమా ఉండబోతుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇప్పటికే కథ లాక్ అవ్వగా, ప్రాథమిక చర్చలు కూడా పూర్తయ్యాయని అంటున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా సినిమాలు తీయడంలో దిట్ట అయిన దేవా కట్టా దర్శకత్వంలో పవన్ నటించనున్నారనే వార్త అభిమానుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ఇదిలా ఉంటే... పవన్ కల్యాణ్ మరోవైపు స్టైలిష్ దర్శకుడు సురేందర్ రెడ్డితో ఓ భారీ ప్రాజెక్ట్‌కు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇదొక పూర్తిస్థాయి కమర్షియల్

## రౌడీ జనార్ధన్ మూవీ కోసం విజయ్ కసరత్తు

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.




## బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ప్రంశసలు




టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం బైకర్ ఇప్పటికే సినీ వర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఇండియాలోనే తొలి మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా తన కాన్సెప్ట్‌తో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది.ఈ ట్రైలర్‌పై పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పందించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రభాస్ 'బైకర్ ట్రైలర్ వైబ్ అదిరిపోయింది' అంటూ ప్రశంసలు కురిపించాడు. ట్రైలర్ చాలా ఎంగేజింగ్‌గా ఉందని, సినిమా టీమ్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశాడు. ముఖ్యంగా శర్వానంద్‌తో పాటు నిర్మాణ సంస్థకు కూడా విజయాన్ని కోరుకున్నాడు. ఈ ట్రైలర్‌లో హై-ఆక్టేన్ రేసింగ్ సీన్స్, ఎమోషనల్ ఎలిమెంట్స్, ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ అన్నీ బ్యాలెన్స్‌డ్ చూపించడం విశేషం. శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ, రేసర్ పాత్రలో తన ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆకట్టుకుంటున్నాడు. మరోవైపు సీనియర్ నటుడు రాజశేఖర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, భారీ తారాగణం ఈ ప్రాజెక్ట్‌లో భాగమైంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ చిత్రాన్ని స్టైలిష్ రేసింగ్ డ్రామాగా రూపొందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ మూవీ టెక్నికల్‌గా కూడా హై స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. మోటోక్రాస్ రేసింగ్ వంటి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వనుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ట్రైలర్‌కు వస్తున్న స్పందనను బట్టి, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదల కానున్న 'బైకర్' మూవీ, శర్వానంద్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.




## నాపేరుతో ఎలాంటి వ్యాపారాలు లేవు

### ఎవరైనా మోసం చేయాలని చూసే ఫిర్యాదు చేయండి

### గాయని మంగ్లీ ప్రకటన విడుదల

ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, 'నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వార్గి నాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



## రీ ఎంట్రీ ఇస్తున్న నటి రోజా

### 12 ఏళ్ల తరవాత తమిళ మూవీతో స్టార్ట్

తమిళ సినీ పరిశ్రమలో సీనియర్ నటీమణుల రీఎంట్రీ ట్రెండ్ కొనసాగుతోంది. ఇటీవల శోభన తిరిగి కోలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు మరో ఫైర్‌బ్రారడ్ నటి, రాజకీయ నాయకురాలు ఆర్కే రోజా కూడా మళ్లీ తమిళ సినిమాల్లో బిజీ అవుతున్నారు. గత కొంతకాలంగా రాజకీయాల్లో చురుకుగా ఉన్న రోజా, ప్రస్తుతం సినిమాలపై మళ్లీ ఫోకస్ పెట్టారు. 12 ఏళ్ల విరామం తర్వాత ఆమె తమిళ ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఇప్పటికే ఆమె నటించిన లెనిన్ పాండ్యన్ షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.ఇదే సమయంలో రోజా నటిస్తున్న మరో చిత్రం అన్బే డయానా కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పారి ఎలవళగన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రమ్య రంగనాథన్ హీరోయిన్‌గా కనిపించ నున్నారు. చెన్నైలోని పెరంబూర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో రోజా కీలక పాత్రలో, ముఖ్యంగా హీరో తల్లి పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'పెరంబూర్ గానా' సాంగ్ మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా ఈ పాటలో రోజా చేసిన మాస్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా గ్యాప్ తర్వాత కూడా తన ఎనర్జీ తగ్గలేదని మరోసారి నిరూపించారు. ఈ పాట వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా లిరికల్ వీడియోలు విడుదల చేస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు.ఇటీవల సీనియర్ నటి రాధిక నటించిన 'తాయి కిళవి' భారీ విజయాన్ని సాధించడంతో, ఇప్పుడు రోజా రీఎంట్రీ మూవీపై కూడా కోలీవుడ్‌లో మంచి బజ్ నెలకొంది. సుదీర్ఘ విరామం తర్వాత రోజా మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రీఎంట్రీతో కోలీవుడ్‌లో రోజా మరోసారి తన సత్తా చాటుతారా అన్నది చూడాలి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com